నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 22, జూన్ 2023 | 16 పేజీలు





# కొత్తగా 2,043 ఆలయాలలో ధూప దీప నైవేద్య పథకానికి శ్రీకారం

అర్చకులకు ధూప, దీప నైవేద్య నియామక పత్రాలను అందజేసిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి

ఆధ్యాత్మిక దినోత్సవంలో పాల్గొన్న మంత్రులు

యాదగిరిగుట్ట వ్రత మండపంలో అంబురాన్నంటిన సంబురాలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి వేడుకల్లో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యాదాద్రి - భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వ్రత మండపంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకల్లో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 2,043 దేవాలయాలకు దూప దీప నైవేద్య పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. అర్చకులకు ధూప దీప నైవేద్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తరువాత పరిస్థితులు ఎలా ఉన్నాయో మనమందనం చూస్తున్నామని, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలో పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా దశాబ్ధి ఉత్సవాలను నిర్వహిస్తుందని, ఆధ్యాత్మిక చింతన కలిగిన ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంత సాంప్రదాయాలకు, ఆలయాలకు, పండుగలకు, వేడుకలకు అత్యంత ప్రాధాన్యత కల్పించడంతో ఆధ్యాత్మిక వైభవం

వివరాలు 16లో..







## ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణలో కాలయాపన

పదవీ కాలం ముగిసినప్పటికీ కొనసాగింపు

ఎన్నికల నిర్వహణకు ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. ఆయా గ్రామాల్లోని పెద్దలు, విద్యావంతులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చు. పాఠశాలల్లో వసతులు కల్పించడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేయడంలో పాఠశాల యాజమాన్య కమిటీలు(ఎస్ఎంసి) ఎంతగానో తోడ్పడుతున్నాయి. పాఠశాలల అభివృద్ధిలో ఎస్ఎంసి సభ్యులను భాగస్వామ్యం చేయడంతో సమస్యలు అధిగమించవచ్చును. విద్యార్థుల ప్రగతికి ఆటంకం కలిగించే అంశాలను పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో చర్చించడం ద్వారా అడ్డంకులను అధిగమించవచ్చు. ఎస్ఎంసి సభ్యులను పాఠశాలల అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం చేయడంతో ఉపాధ్యాయులకు సమస్యల భారం

వివరాలు 2లో..





## భట్టికి అస్వస్థత



**కేతేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త :** పీపుల్స్ మార్చ్ ప్రజా సమస్యల మీద సిఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క పాదయాత్ర నకిరేకల్ నుండి కేతేపల్లికి చేరుకోవడం జరిగింది. కేతేపల్లి నుండి ఉప్పలపాడు కొప్పోలు భీమారం మీదుగా సూర్యాపేట వెళ్లాలికానీ వడ దెబ్బ కారణంగా విక్రమార్క అస్వస్థకు గురైనారు. అస్వస్థకు గురైన సంగతి తెలుసుకొని వారి ధర్మపత్ని కేతేపల్లి శిబిరానికి చేరుకొని సపర చర్యలు చేస్తూ వైద్యులు చేసే ట్రీట్మెంట్‌ని పరివేక్షిస్తున్నారు. మంగళవారం నుండి బుధవారం సాయంత్రం వరకు కేతేపల్లి హెడ్‌క్వాటర్‌లో

2లో...

## ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణలో కాలయాపన

మొదటి పేజీ తరువాయి

కూడా తగ్గుతుంది. ఆర్‌టీఈ-2009, సెక్షన్ 21(1) ప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే ఈ కమిటీలను ఎన్నిక చేస్తారు. ఏ పాఠశాలల్లో అయితే పిల్లలు చదువుకుంటున్నారో వారి తల్లిదండ్రులు ఈ ఎన్నికల్లో పోటీ చేయుటకు అర్హులు. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఎస్ఎంసి ఎన్నికలు కొంత కాలంగా నిర్వహించకుండా ఉన్న కమిటీల పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. విద్యాశాఖ నిర్లక్ష్యం వల్లే ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2019 సంవత్సరంలో ఎన్నిక చేసిన ఎస్ఎంసి కమిటీలే నేటికీ కొనసాగుతున్నాయి. ప్రతి రెండేళ్లకొకసారి ఎన్నికలు నిర్వహించాలి. 2021తో పదవీ కాలం ముగిసినప్పటికీ ఎన్నికల నిర్వహణ వాయిదా వేస్తూ ఉన్న కమిటీలనే కొనసాగించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ఎస్ఎంసి కమిటీలకు చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు సభ్యులు కూడా ఉంటారు. పదవీ కాలం ముగిసిన తరువాత కూడా 2021 నుండి ప్రతి ఆరు మాసాలకొకసారి వారి పదవీ కాలం పొడిగిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల పిల్లల చదువు పూర్తి అయింది. అయినప్పటికీ వారే కొనసాగుతున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని ఉపాధ్యాయ సంఘ నాయకులు అంటున్నారు. ఈ క్రమంలో వారి పదవీ కాలం పొడిగించడం సరైంది కాదంటున్నారు. పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లల తల్లిదండ్రులే ఈ కమిటీల ఎన్నికకు అర్హులు. ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీల నాయకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు మాత్రం జాప్యం చేస్తూ ఉన్న కమిటీలనే కొనసాగిస్తూ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా ఈ విషయమై ప్రభుత్వానికి విన్నవించారు. పాఠశాలల అభివృద్ధి నిధుల ఖర్చు విషయమై ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులతో చర్చించి సమిష్టి నిర్ణయంతీసుకోవాలి.వారు అందుబాటులో ఉండకపోవడంతో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారు వచ్చేంత వరకు ఎదురు చూడాల్సి వస్తుంది. దీంతో అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయని పలువురు ప్రధానోపాధ్యాయులు పేర్కొంటున్నారు.మంచి ఉద్దేశ్యం, లక్ష్యంతో ప్రభుత్వం ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహిస్తున్న ప్పటికీ నిర్దేశించిన సమయంలో ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం దెబ్బ తింటుంది. ప్రతి తరగతి నుండి ఎన్నుకోబడిన ప్రతినిధుల నుండి ఒకరిని చైర్మన్‌గా, మరొకరిని వైస్ చైర్మన్‌గా ఎన్నుకుంటారు. మహిళలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తారు. మన ఊరు - మన బడి, బడిబాట తదితర పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నందున ఎస్ఎంసి ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఉపాధ్యాయసంఘాలనాయకులు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### హామీల అమలులో విఫలమైన టిఆర్ఎస్...మాజి మంత్రి జానారెడ్డి



త్రిపురారం, 21జూన్,ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఏం చేసిందో వారినేఅడగాలని,కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజి మంత్రి,సిఎల్పీనేత కుందూరు జానారెడ్డి అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, తన తనయుడు, కుందూరు జయవీర్‌రెడ్డి ప్రతి తండాకు కాంగ్రెస్ జెండా అనే నినాదంతో చేపట్టిన గిరిజన చైతన్య యాత్రలో భాగంగా బుధవారం మండలంలోని కాపువారి గూడెంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ బాస్కర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆధరాభిమానాలతో 7పర్యాయాలు ఎమ్మెల్యేగా,15ఏళ్ల మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషించానన్నారు. గత 40ఏళ్ల క్రితమే ఈ ప్రాంతాన్ని తాగు,సాగునీరు విద్యుత్ రహదారులు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ముందుంచానన్నారు.కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప ఆచరణకానీ హామీలతో అధికారంలోకి వచ్చిన 9ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. మాయ మాటలతో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు మీ ముందుకు వచ్చే అధికార పార్టీ నాయకుల మాటలను నమ్మకుండా ప్రజలకు సేవచేసే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు.అంతకుముందు చైతన్యయాత్ర సారథి ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులుకుందూరు జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ జానారెడ్డి తనయుడిగా, తన తండ్రికి మీరందించిన ఆధరాభిమానాలు మరువలేనివని అదేవిదంగా మీరు నన్ను తమ బిడ్డగా భావించి నాపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. జనారెడ్డి వారసుడిగా,మీ బిడ్డగా అధికార పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి పోసపోవద్దని చైతన్యపరిచేందుకే యాత్ర చేపట్టానన్నారు. మీ అండ,ఆధరాభిమానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో 2లక్షల పంట రుణాలమాఫి,ఇంటి నిర్మాణానికి 5లోలు,అర్హులైన భార్యాభర్తలిద్దరికీ పెన్షన్, 500లకే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.కాపువారి గూడెం,పలుగుతండా, మీట్యతండా , కుంకుడుచెట్టు తండా ,బడాయిగడ్డలలో చేపట్టిన చైతన్యయాత్రలకు ప్రజలనుండి విశేషస్పందన లభించింది.గిరిజనులు అడుగడుగునా మంగళహారతులు,నీరాజనాలు పలికి కోలాటాలు, ఆటపాటలతో,సాంప్రదాయ నత్యాలతో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సబ్యులు కర్నాటి లింగారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్పీటిసి ధనావత్ భారతి, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య,మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, అంకతి సతనయం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ, ఆల్లంపల్లి జానయ్య, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజారమేష్ యాదవ్, పార్టీ అనుబంధ సంఘాల మండల బాధ్యులు పిబి రవి, వెంకట్రామ్ నాయక్; పద్మ, నాయకులు వెంకట్‌రెడ్డి, మైలారుశెట్టి సైదయ్య, నేనావత్ ధర్మనాయక్,అనిల్,సైదానాయక్,ఉషానాయక్,పిబి శ్రీనివాస్, ఉన్నారు.

**నియామకం:** మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కాపువారి గూడెంకు చెందిన గిరిజన యువనేత నేనావత్ ధర్మనాయక్‌ని నియమించారు. ఈ మేరకు నియామక పత్రం అందజేశారు.



## అస్వస్థత భట్టికి

మొదటి పేజీ తరువాయి

డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం నడుస్తున్నది సైలన్ బాటిల్స్ ఎక్కించడం జరిగినది వడదెబ్బ కారణంగా జ్వరం కూడా వచ్చినది కేతేపల్లి శిబిరంలో వైద్యం జరుగుచున్నది మాజీ మంత్రివర్యులు రామ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ముల్లు రవి, పటేల్ రమేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య, కేతేపల్లి కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, ఎంపిపి శేఖర్, టిపిసిసి



ముస్లిం మైనార్టీ సెల్ ఎండి యూసఫ్‌జానీ, రాష్ట్ర నాయకులు వేదాస్ శ్రీధర్ కుమార్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ దైద రవీందర్ గుణగంటి రాజు, గుండా జలేందర్‌రెడ్డి, మధిర నియోజకవర్గం నుండి మండల నాయకులు జిల్లా నాయకులు ఇంకా తదితరులు పరామర్శించారు.

## క్రీడా రంగ అభివృద్ధిలో తెలంగాణ దేశానికి దిక్సూచి

### ఘనంగా ఒలపింక్స్‌డే రన్

### జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట : క్రీడా రంగ అభివృద్ధిలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందని, క్రీడలు ఆరోగ్యానికే కాదు సమాజానికి మేలు చేకూరుస్తుందని దశాబ్ద కాలంలో క్రీడా రంగం ఎంతో అభివృద్ధి చెందిందని క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం ప్రపంచ ఒలంపిక్ రన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్య ంలో నిర్వహించిన ఒలంపిక్ రన్‌ను జెండా ఊపి ఆయన ప్రారంభజంచిన అనంతరం మాట్లాడారు. రెండు కిలోమీటర్ల మేర ఈ రన్ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంలో క్రీడా రంగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. స్టేడియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రధాన భూమిక వహించిందన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ కన్వీనర్ నామ నర్సింహరావు, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, కమీషనర్ రామానుజులరెడ్డి, స్పోర్ట్స్ అధికారి వెంకటరెడ్డి, డీఈవో అశోక్, డిటిడివో శంకర్, కమిటీ సభ్యులు శ్రీనివాస్, లింగయ్య, వీరయ్య, మల్లేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి



వలిగొండ, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకుని బలోపేతం కావాలని చేనేత శాఖ ఆర్డీఎం యం.వెంకటేశం సూచించారు. బుధవారం స్థానిక రైతు వేదికలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. హైద్రాబాద్ రీజనల్ పరిధిలోని పట్టణాలలో పల్లెల్లో చేనేత కార్మికులు ఉన్న వద్ద ప్రాంతంలో సదస్సుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు చేనేత మిత్ర, నేతన్న చేయూత, నేతన్న భీమా, ఇతర బ్యాంకు లోన్‌లపై అవగాహన కల్పించి 100 శాతం ప్రతి కార్మికుడికి వివరించి లబ్ధి చేసేందుకు ఈ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను అనుసరించి నెలసరి వేతనాలు పొందే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ విద్యాసాగర్, ఏడీ చత్రపతి, ఏడీవో సాయకుమార్ నేత కార్మికులు గర్ధాసు నర్సింహా, ఆయిటిపాముల కుమార్, రాపోలు శ్రీను, ఎలగందుల కృష్ణమూర్తి, చింధం సత్యనారాయణ, జెల్లచందయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట బాలికల పాఠశాలలో టాయిటెల్స్ ప్రారంభం

రాజాపేట, ప్రభాతవార్త : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం జడ్పీటీసీ నిధులతో సాంక్షన్ కాబడిన టాయిలెట్స్‌ను సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలంగౌడ్, ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్‌గుప్తా, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ మాడోత్ దేవుల, పాఠశాల దాతలు మాజీ ఎంఈవో బల్లా దామోదర్, శ్రీశైలంగౌడ్, ఎర్రగోగుల జశంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.మల్లెమాల, ఉపాధ్యాయుని బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు. అదేవిదంగా బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.



# ఈ సీజన్ నుండే ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

అనంతగిరి, జూన్ 21 ప్రభాతవార్త

ప్రస్తుత వానాకాలం సీజన్ నుండే ప్రతి రైతు కూడా తమ కుటుంబాల కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య కోరారు. బుధవారం మండలంలోని చనుపల్లి, పాలారం, పాలారం తండా, కిష్టాపురం గ్రామాల్లో ఆయన చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామాలతో పాటు పట్టణంలో కూడా రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతుందని, అనేక మంది మృతి చెందుతున్నారని, దానికి కారణం మనం నిత్యం తినే ఆహారం అన్నారు. పురుగు మందులు, తెగుళ్ల మందులు, కలుపు మందులు విపరీతంగా ఉపయోగించడం వలన రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. అలాగే భూసారం కూడా పూర్తిగా దెబ్బ తింటుందన్నారు. దీంతో భవిష్యత్‌లో మానవుని మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. ప్రతి రైతు కూడా నేల తల్లిని కాపాడుకుంటూ తమ కుటుంబాలు కూడా ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భూసార సంరక్షణకు సేంద్రీయ ఎరువులైన పశువుల పెంట ఉపయోగించాలని, పచ్చిరొట్ట ఎరువులు జీలుగ, పిల్లి పెసర, జనుము చల్లుకోవాలన్నారు. అదే విధంగా జీవామృతం, ఘనామృతం తయారీ విధానంతో పాటు సహజ సిద్ధంగా పంటలపై ఆశించే చీడపీడల నివారణ కోసం ద్రావణాల తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చనుపల్లి అభ్యుదయ రైతు ఏలేటి వెంకటేశ్వర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని నిరసన

మునగాల, జూన్ 21 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది బుధవారం మోడల్ స్కూల్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు సంఘం జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 మోడల్ స్కూల్ హాస్టళ్లలో పనిచేస్తున్న సిబ్బందికి నేటికీ ఉద్యోగ భద్రత లేదన్నారు. అధిక పనిభారం వర్కర్లపై పడుతుందన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవడం కష్టతరంగా మారిందన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు కనీస వేతనం రూ. 27 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, నాగరాణి, అలివేణి, దాసరి చిన్ని, సంపూర్ణ, ఈశ్వరి, కోట సుజాత, కామళ్ల సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీవైఎల్ జిల్లా 8వ మహాసభను జయప్రదం చేయాలి


మునగాల, జూన్ 21 ప్రభాతవార్త



ఈ నెల 24న జిల్లా కేంద్రంలో నిర్వహించే పీవైఎల్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పీవైఎల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అనంత రామయ్య, సుందరయ్య కోరారు. మండల కేంద్రంలో పీవైఎల్ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. యువకుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై ప్రగతిశీల యువజన సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఐక్యమై ఉద్యమించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నేలమట్టం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నం బ్రహ్మం, వి. నరేష్, కార్తీక్, నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మునగాల, జూన్ 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను కలిగి ఉండాలన్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అనంతరం మల్లయ్యయాదవ్ - ఇందిర దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా టిఆర్ఎస్‌వి నియోజకవర్గ నాయకులు పాషా ఆధ్వర్యంలో ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

మునగాల, జూన్ 21 ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రామ సర్పంచ్ కామళ్ల బుచ్చమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో బిక్కసాని వీరయ్య కాంతమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో దాత దాసరి శ్రీను తన సోదరుడు దాసరి నరేష్ జ్ఞాపకార్థం వరుసగా ఐదవ సంవత్సరం విద్యార్థులకు రూ. 6 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా దానం అన్ని దానాల్లో కెల్ల గొప్పదనమన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలకు ఒక విద్యావాలంటీర్‌ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ విజయ తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, ఒప్పంద ఉపాధ్యాయిని ధనలక్ష్మి, గ్రామపంచాయితీ కార్యదర్శి కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

కోదాడ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త



తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బుధవారం స్థానిక ఎంఎస్ విద్యా సంస్థలో నిర్వహించారు. ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో ఎస్ఎస్‌రావులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ అని, తెలుగు, ఉర్దూ, హిందీ, ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం కలిగి తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆశయాలను ఆచరణలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట రంగారావు, అధ్యాపకులు ప్రసాద్, జిఎస్ఎన్‌రెడ్డి, విజయభాస్కర్, నాగిరెడ్డి, ఆఫీస్ సిబ్బంది సీతారామయ్య, పందిరి ఫౌండేషన్ సభ్యులు బారి వెంకన్న, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింపజేసిన సీఎం కెసిఆర్

మునగాల, జూన్ 21 ప్రభాతవార్త

తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింపజేసే విధంగా సీఎం కెసిఆర్ చేస్తున్న కృషి అభినందనీయమని సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. తెలంగాణలో భూలోక వైకుంఠంగా యాదాద్రిని వాస్తు శిల్ప కళతో పునర్నించి కొండగట్టు అంజన్న, వేములవాడ, ధర్మపురి ఆలయాలకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి తన ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటుకున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నో పురాతన దేవాలయాలు, ప్రసిద్ది చెందిన చారిత్రాత్మకమైన కట్టడాలతో నిర్మించిన ఆలయాలు, ఎన్నో వందల వేల ఎకరాల భూములు కేటాయించినా నామమాత్రపు కౌలు రాకుండా అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకునే విషయంలో అధికారులు వైఫల్యం కారణంగా పురాతన దేవాలయాలు అభివృద్ధికి నోచుకోకుండా శిథిలావస్థలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆధ్యాత్మిక దినోత్సవం పూర్తి స్థాయిలో విజయవంతం కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో కలిసి పనిచేసి దేవాలయాల పేరు మీద ఉన్న భూములను స్వాధీనం చేసుకుని పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు

## అనంతగిరి హరిహరపుత్ర దేవాలయానికి కుర్చీల విరాళం

అనంతగిరి, జూన్ 21 ప్రభాతవార్త



మండల కేంద్రమైన అనంతగిరిలోని తెలంగాణ శబరిమల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామ మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు - రూప దంపతుల మనవడు వెంపటి కృషివ్ పేరుతో, అనంతగిరి వాస్తవ్యులు కక్కిరేణి ప్రభాకర్ - శ్రీలత దంపతులు భక్తుల సౌకర్యార్థం 100 కుర్చీలను బుధవారం ఆలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ట్రస్టు వారు దాతలను ఘనంగా సన్మానించి స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, సభ్యులు కక్కిరేణి రామారావు, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్, మహాలక్ష్మయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుంటి రఘునాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కోదాడ రూరల్, జూన్ 21 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక గుంటి రఘునాథస్వామి దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ఔన్నత్యాన్ని దశదిశలా చాటేలా పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేశారన్నారు. సర్వమతాల సమ్మేళనంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం, క్రైస్తవుల అభ్యున్నతికి సైతం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగరి బాబు ఉన్నారు.

## సమీకృత మార్కెట్ ఏర్పాటును నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతి

*దేవరకొండ, జూన్ 21, (ప్రభాతవార్త):*



పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఆవరణంలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటును నిలిపివేయాలని బుధవారం ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది మేధావులను తీర్చిదిద్దిన కళాశాలలో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థుల చదువులపై ప్రభావం పడుతుందన్నారు. దీంతో విద్యార్థులు విద్యకు దూరం కాక తప్పదు అన్నారు. మార్కెట్‌కు స్థలాన్ని కేటాయిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు మైదానం కనుమరుగవుతుందని అన్నారు. వేరేచోట సమీకృత మార్కెట్ నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, పట్టణ కౌన్సిలర్లు గాజుల మురళి, పులిజాల లక్ష్మి, బీజేపీ ప్రధాన కార్యదర్శి జల్లా బాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు గంజి హరిశంకర్, ఇడెం రవికుమార్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు చండీశ్వర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్

### ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*దేవరకొండ, జూన్ 21, (ప్రభాతవార్త):*



తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసి ఆజన్మాంతం బ్రహ్మచారిగా గడిపిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నేనావత్ శ్రీనునాయక్, జయప్రకాశ్ నారాయణ, మహమ్మద్ రైస్, చిత్రం ప్రదీప్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

### ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

*దేవరకొండ, జూన్ 21, (ప్రభాతవార్త):*



ప్రతి ఒక్కరూ యోగా ఆచరించడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణం లోని స్పోర్ట్స్ భవన్‌లో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ యోగ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల యవ్వనంగా ఉంటారని అనేక శారీరక రుగ్మతల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. చిన్న చిన్న జబ్బులు కూడా యోగాతో ఇట్టే తగ్గిపోతాయన్నారు. మనిషి శరీరం సహరిస్తే మనం ఎన్నో రకాల కార్యక్రమాలు చేయగలమని అందుకు యోగా సాధనంగా తప్పకుండా ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌వీటీ, ఎర్ర రాజు, రమావత్ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 21 (ప్రభాతవార్త)*



అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. దివీస్ ల్యాబోరేటరీస్ పరిశ్రమ ఆవరణలో యోగా గురువు పాలకుర్ల పాండు ఆధ్వర్యంలో దివీస్ ఉద్యోగులతో కలిసి యోగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో దివీస్ జిఎంలు పెండ్యాల సుధాకర్‌రావు, ఎస్.రామకృష్ణ, జి.హేమంత్ కుమార్, సీనియర్ ఆఫీసర్ కె.శివప్రసాద్, ఉద్యోగులు తదితరులున్నారు. స్థానిక ఫైలాన్ పార్కులో పాలకుర్ల పాండు యోగా మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఊడుగు వెంకటేశం, దాసోజు భిక్షమాచారి, కడారి ఐలయ్య, కట్టా కృష్ణ, దుర్గయ్య, మల్లేశం, యోగా అభ్యాసకులు తదితరులున్నారు. అదే విధంగా మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వెల్మూరి జంగయ్య, చింతల తిరుమల్‌రెడ్డి, పొట్ట రవీణ్, ఊడుగు రమేష్, నిరుడు మురళి, ఉప్పాగుల వెంకటేశం, చింతల ప్రభాకర రెడ్డి, జెటంగి రవి, కాసర్ల సత్యవర్ధన్‌రెడ్డి, టంగుటూరి బ్రహ్మయ్య, కోరిమి శేఖర్ తదితరులున్నారు.

## విద్యుదాఘాతానికి గురై పాడిగేదె మృతి

*బీబీనగర్, జూన్ 21 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన రైతు కసగోని ఎల్లాగౌడ్‌కు చెందిన పాడిగేదె వ్యవసాయ పొలంలో మేతకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై పాడిగేదె మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరి పంటలను కోసిన తర్వాత పొలంలో మేత కోసం పాడిగేదె వెళ్లింది. ప్రమాదవశాత్తు అప్పటికే విద్యుత్ వైర్లు తెగి కింద పడిపోయాయి. మేత కోసం వెళ్లిన పాడిగేదెకు వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.1.5 లక్షల విలువచేసే పాడిగేదె మృతి చెందడంతో రైతుకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దూప దీప నైవేద్యాల కోసం సర్టిఫికేట్ల అందజేత

*బీబీనగర్, జూన్ 21 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం మీది తండా కంచల మైసమ్మ తల్లి దేవాలయం, నెమురగొమ్ముల హనుమాన్ దేవాలయాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ దూప దీప నైవేద్యం కోసం బుధవారం యాదాద్రి దేవాలయం సన్నిధిలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, విద్యుత్ శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిల సమక్షంలో సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పురోహితులు ప్రమోద్, ప్రదీప్, పాండుగౌడ్ తదితరులున్నారు.

## భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

*చౌటుప్పల్, జూన్ 21 (ప్రభాతవార్త)*

దేశంలో, రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాజీవ్ స్మారక భవన్‌లో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గడాల శ్రీను, అక్రమ్ పాషా, బాల మల్లేశం, లగ్గోని పాండు, ఎండి.ఆరీఫ్, మల్లె యాదగిరి, బలికె నర్సింహ, గంగనబోయిన భిక్షపతి, అనిష్ పాషా, చెర్కు శివ, వర్కాల చంద్రయ్య, పాషాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, మున్సిపల్ కమిటీల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బోయ రామచంద్రం, కేతరాజు అచ్చయ్య, వల్లం శ్రీను, పందుల రాజేష్, వెలుగు రాంబాబు, బొమ్మకంటి శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 21 (ప్రభాతవార్త)*



ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలను బుధవారం తంగడపల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ చూపిన ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రావుల ముత్యాలు, కొయ్యడ శేఖర్, బొడ్డు ముత్యం, రావుల లింగస్వామి, కేతరాజు బాలకృష్ణ, అస్లాంఖాన్, కేతరాజు హరీష్, నాని, పరిపూర్ణచారి, లింగస్వామి, నర్మదా, గట్టు రామచంద్రం, కె.అంజయ్య, స్వామి తదితరులున్నారు. అదే విధంగా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ 12వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. తంగడపల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో ఆ సంఘం అధ్యక్షులు కందికూరి కిషోర్, ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు శ్రావణ్‌కుమార్, ఎంవి.చారి, దాసోజు సంపూర్ణచారి, చొల్లేటి లక్ష్మీనారాయణ, పాండు, రాము, శ్రీను, నాగేష్, మల్లికార్జున్, కృష్ణమూర్తి, వెంకన్న తదితరులున్నారు.

## దివీస్ యాజమాన్యంకు ఉత్తమ దాత అవార్డు

*చౌటుప్పల్, జూన్ 21 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్‌లోని దివీస్ యాజమాన్యం విద్యాభివృద్ధితో పాటు గ్రామాల అభి వృద్ధి అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ వేడుకల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ దాత అవార్డును ప్రకటించి ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 650 ప్రభుత్వ పాఠశాల్లో ఆర్వో ప్లాంట్లు, పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, యూనిఫామ్స్, హార్లిక్స్, షూస్, సాక్స్, బెంచీలు, ల్యాబ్ పరికరాలు ఇలా అనేకం అందించడం పట్ల అభినందనలు తెలుపుతూ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీల చేతుల మీదుగా ఉత్తమ దాత అవార్డును దివీస్ మేనేజర్ సిహెచ్.వీరయ్య అందుకున్నారు.

## రైతు బంధు కోసం దరఖాస్తుల ఆహ్వానం

*చౌటుప్పల్, జూన్ 21 (ప్రభాతవార్త)*

వానాకాలం 2023 రైతు బంధుకు సంబంధించి జూన్ 16వ తేదీ వరకు భూ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు వ్యవసాయ భూమి పట్టాదారు పాసు పుస్తకంను తీసుకుని మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో కొత్తగా 1032 కొత్త పాసు పుస్తకాలు మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకు 1786 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. మిగతా వారు తమ పటా దారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, దరఖాస్తు ఫారంతో తమ కార్యాలయంలో అందించాలని కోరారు.

# సర్వమతాలకు ఆదరణ..ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ క్రైం, జూన్ 21 (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ హయాంలోనే సర్వ, మతాలకు ఆదరణ లభిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మస్జీద్ సదాయేమీర్ అలం సందర్శించి ప్రార్థనలో పాల్గొని మాట్లాడుతూ అధ్యాత్మిక సందర్భంగా అన్ని మతాల ప్రార్థనమందిరాలను సందర్శించి వారితో మమేకమై ప్రార్థనలు చేయాలని సలహాలు ఇవ్వడం సర్వమతాలను ఆదరింపుకు నిదర్శన మన్నారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ భార్గవ్, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావులను ఘనంగా సన్మానించారు. మిర్యాలగూడ నియోజక వర్గంలో అధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ నియోజక వర్గ పరిధిలోని దామరచర్లలోని వాడపల్లిలో గల శ్రీమీనాక్షి అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో, మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంఎ సలీం, ఉదయ్‌భాస్కర్, మాజీ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, వీర కోటిరెడ్డి, మస్జీద్ కమిటి అధ్యక్షులు మహి మూద్అలీ, సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీ దొద్దీన్, ఎండి ఆస్లాం, అర్షద్, ముఫ్తీలు ఎండి ఇమ్రాన్, జావెద్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, గుడిపాటి సైదులుబాబు, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, మట్టపల్లి సైదులుయాదవ్, ఏడుకొండలు, వహీద్, రమేష్, ఎండి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు నూకల హన్మంతరెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, సమీఖాద్రి, షేక్ అహ్మద్, అహ్మద్‌చావుస్, బాబుజాని, ఎండి ఫయాజ్, జహంగీర్, ఎండి అయాజ్, మాజీ కౌన్సిలర్ పెరుమాళ్ళ సుశీలజోజి, అయోధ్య, పత్తిపాటి నవాబ్, సైదిరెడ్డి, కోడిరెక్క చిన్నప్ప, పూనాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని కాపాడిన గ్రామీణ పోలీసులు

మిర్యాలగూడ క్రైం, జూన్ 21 (ప్రభాతవార్త)



కుటుంబ సమస్యలతో రైలుకిందపడి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తిని మిర్యాలగూడ గ్రామీణ పోలీసులు కాపాడిన ఘటన బుధవారం మిర్యాలగూడ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే విజయవాడ ఆర్టీసి డిపోలో పొరుగు సేవలో ఒప్పందంపై డ్రైవర్‌గా పనిచేస్తున్న నాగ మల్లేశ్వర రావు తన తల్లి వద్దకు వచ్చి కుటుంబ కలహాలతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకునేందుకు స్థానిక రైల్వేస్టేషన్‌కు వెళ్లి రైలు పట్టాలపై కూర్చోగా సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు బాధితున్ని కాపాడి పోలీస్ స్టేషన్ తీసుకొచ్చినట్లు తెలిపారు. బాధితుడిని వ్యక్తి గతంగా కౌన్సి లింగ్ చేసి కుటుంబ సభ్యుకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు..పట్టించుకోని అధికారులు

## -బిసి సంఘాల అధ్వర్యంలో ధర్నా

మిర్యాలగూడ రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా విద్యా వ్యాపారం చేస్తు న్నప్పటికి ప్రభుత్వం ఫీజులు నియంత్రించడంలో పూర్తిగా విఫల మైందని, ప్రభుత్వ యంత్రాంగం ప్రైవేట్ పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్‌లు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ బిసి, ఎస్‌సి, ఎస్‌టి సంఘాల అధ్వర్యంలో మిర్యాలగూడ మండల విద్యాధికారి కార్యా లయాన్ని ముట్టడించిన అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, అడ్మిషన్ ఫీజు పేరిట లక్ష రూపాయలు దోచుకుంటున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సురేష్, సందాల సాంబయ్యమాదిగ, కోట చంద్రబాబు, రమేష్, శ్రీను, గంగాధర్, రాము, సునీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని వసతులను కల్పించేందుకు కృషి చేస్తా - ఎంపిపి

నార్కట్‌పల్లి, జూన్ 21 (ప్రభాతవార్త)

రోజురోజుకు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపధ్యంలో వారికి అన్ని వసతులు కల్పించేందుకు పూర్తి కృషి చేస్తామని నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో సత్రం బడి ముందు ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనం నిరు పయోగంగా ఉండడంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని భవనాన్ని అంగన వాడీ కేంద్రంగా నిర్మాణించేందుకు ఏర్పాట్లు చేసి ప్రారంభించారు.విద్యార్థుల సంఖ్య పెరుగుతన్నందున ఈ ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులకు వసతులు కల్పించేందుకు చిన్న చిన్న మౌళిక వసతులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గర్భిణీలకు విద్యార్థులకు ప్రభుత్వం అందించే పౌష్టికా హారాన్ని అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని, అదే విధంగా చిన్నా రులకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు.కార్యక్రమంలో ఎంపిటిసి1 దుబ్బాక పావని శ్రీధర్, ఎంపిటిసి2 పుల్లెంల ముత్తయ్య , బాణాల భాస్కర్‌రెడ్డి, సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, గోదాల వెంకట్ రెడ్డి, కన్నె బోయిన సైదులు, ఏళ్ల వెంకన్న, చుక్కయ్య, గ్రామస్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిసిలందరూ సత్తా చాటాలి

మిర్యాలగూడ రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త)



రాబోయే ఎన్నికల్లో బిసిల సత్తా చాటాలని సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ బొంగు ప్రసాద్‌గౌడ్ అన్నారు. బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య అధ్యక్షతన బుధవారం మిర్యాలగూడలో జరిగిన నియోజకవర్గస్థాయి సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ లక్ష్మణ్, ప్రసాద్‌లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బిసి అభ్యర్థులను ఎన్నికల్లో నిలబెట్టి తమ సత్తా చాటుతామన్నారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు చేయని పార్టీలకు తగిన గుణపాఠం చెప్తామన్నారు. సోషల్ జస్టిస్ పార్టీ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కెవిగౌడ్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ పొలికల్ ఫ్రంట్ ద్వారా రాజ్యాధికారం సాధించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. వైహెచ్ఎస్ జాతీయ అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ 75ఏళ్ల అగ్రకుల పాలనలో అట్టడుగు వర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్‌కు ఘన నివాళులు.

మిర్యాలగూడ క్రైం, జూన్ 21 (ప్రభాతవార్త)

తెలంగాణ సిద్ధాంతకర్త, మలిదశ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ నియోకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, సంఘాల ప్రతినిధులు ఘ నివాళులు అర్పించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర అవశ్యకతను గుర్తించి జన్మంతా తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నూకల హన్మంతరెడ్డి, పత్తిపాటి నవాబ్, గోవింద్‌రెడ్డి, ఎండి షోయబ్, పూనాటి లక్ష్మీనారాయణ, యాదగిరి, గుడిపాటి సైదులుబాబు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 21 (ప్రభాతవార్త)



అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అల్లందేవిచెరువులో బుధవారం ఉపాధి కూలీలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ యోగా సంపూర్ణ ఆరోగ్యంకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి, వార్డు సభ్యులు ముక్కెర్ల స్వామి, ఉపాధి హామీ ఈసి లహరి, టిఎ మల్లేశం తదితరులున్నారు. అదే విధంగా కామన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో నారాయణపురంలో నిర్వహించిన యోగా వేడుకల్లో జిల్లా యువజన, క్రీడల అధికారి కె.ధనంజనేయులు ముఖ్య అతిధిగా పాల్గొని యోగా ఆసనాలు వేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం కాపాడుకోవడం కోసం యోగా ఆసనాలు వేయాలన్నారు. శరీరంలోని రుగ్మతులను తొలగించేందుకు యోగా ఆసనాలు ఎంతగానో దోహదపడుతయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, యోగా గురువు బొడ్డుపలిల సైదులు, రాచకొండ రాజప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూరెపల్లి వెంకటేశం, సిలువేరు సైదులు, బొడ్డుపల్లి రమేష్, సురేష్, సందీప్, జున్ను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం, జూన్ 21 ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో బుధవారం యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణా యామం చేశారు. ప్రిన్సిపాల్ షరీఫ్ మాట్లాడుతూ యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. యోగా దినచర్యలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రత్నవరం గ్రామంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి ఆధ ్వర్యంలో యోగాడే నిర్వహించారు. యోగా ప్రాధాన్యతను ఆమె తెలియజేశారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి

నడిగూడెం, జూన్ 21 ప్రభాతవార్త




లక్ష రూపాయలలోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతర ం అధికారులకు వినతిపత్రం అందజేశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని, కొత్తగా రుణాలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, తిరపయ్య, వెంకటనారాయణ, పిచ్చయ్య, వెంకన్న, జగన్, వెంకట్, రాము, కోటయ్య, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు మహర్ధశ

నడిగూడెం, జూన్ 21 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ఆలయాలకు ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ మహర్ధశ కల్పిస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని సిరిపురం శ్రీ రంగనాయకస్వామి దేవాలయంలో బుధవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను కలిగి ఉండాలన్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. రంగనాయకస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఎంపిటిసి శెట్టి జ్యోతి, తెల్లబెల్లి సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, ఆర్ఐ గోపాలకృష్ణ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని నిరసన

నడిగూడెం, జూన్ 21 ప్రభాతవార్త



మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని బుధవారం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ మాట్లా డుతూ రాష్ట్రంలోని 175 మోడల్ స్కూల్ హాస్టళ్లలో పనిచేస్తున్న సిబ్బందికి నేటికీ ఉద్యోగ భద్రత లేదన్నారు. అధిక పనిభారం వర్కర్లపై పడు తుందన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవడం కష్ట తరంగా మారిందన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. వారి సర్వీ స్‌ను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు కనీస వేతనం రూ. 27 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక, కళావతి, ఈశ్వ రమ్మ, రాములమ్మ, మంగమ్మ, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలి

కోదాడ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త



ఈ నెల 25న నల్లగొండ టిఎన్‌జీవో భవన్‌లో జరుగుతున్న భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలని ప్రజాసైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. బుధవార ం స్థానిక ఎంఎస్ కళాశాల ఆవరణలో సదస్సు విజయవంతానికై కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని భారత ప్రజలమైన మేము కాపాడుకుంటాం దేశాన్ని రక్షించుకుంటామన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రైవేట్‌పరమై పెరిగిన ధరలతో ప్రజా జీవితం సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందన్నారు. ప ందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామిక విలువల రక్షణ కోసం జరుగుతున్న సదస్సుకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసైన్స్ వేదిక జిల్లా కార్యదర్శి సుదర్శన్, ముత్తవరపు రామారావు, గంధం బంగారు, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జిల్లా ప్రిన్సిపాల్‌గా ఎం. నాగు

కోదాడ రూరల్, జూన్ 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న జరిగిన విద్యా దినోత ్సవ వేడుకల సందర్భంగా కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ఉత్తమ సేవలు, తోడ్పాటును అందించినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు సూర్యాపేట జిల్లా నుండి డిగ్రీ కళాశాలల ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికయా ్యరు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మ ంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు శ్రీనివాసాచారి, నిర్మలకుమారి, రామారావు, నాగరాజులు ఉత్తమ అధ్యాపకులుగా అవార్డులను అందుకున్నారు.

## రాష్ట్రంలో అన్ని మతాలకు సముచిత స్థానం - ఎంపిపి

నార్కట్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సముచిత స్థానం కల్పించి వారి అభివృద్ధికి పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే నని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక దినోత్సవం ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా క్రైస్తవ విశ్వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో మరెక్కడా లేని విధంగా బతుకమ్మ చీరల పంపిణీ, క్రైస్తవులకు బట్టల పంపిణీ, రంజాన్ కానుకలు, ప్రేమ విందులకు, ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి అందరికీ సమాన స్థానాన్ని కల్పిస్తున్నారని ఆయన అన్నారు. మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూడా ముఖ్యమంత్రిని అనుసరిస్తూ నియోజకవర్గ అభి వృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, డిప్యూటి తహశిల్దార్ మురళీమోహన్, ఎంపిఓ సత్యనారాయణ, ఆర్ఐ తరుణ్ కుమార్, తొండల్‌వాయి ఉపసర్పంచ్ చింత సుధాకర్, చింత మహేశ్, నియోజకవర్గ క్రైస్తవ నాయకులు స్థానిక పాస్టర్ పి. అబ్రహామ్, పాస్టర్ ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశము

నార్కట్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ తశాబ్ది ఉత్సవాలలో భాగంగా "అమరుల సంస్మరణ" కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న సర్వసభ్యసమావేశానికి అందరు ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఎంపిడిఓ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవము

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



9వ అంతర్జాతీయ యోగ దినోత్సవము భారత స్వాభిమాన్ ట్రస్ట్ పతంజలి యోగ సమితి మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్థానిక చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు నాగులపల్లి శ్యాంసుందర్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా నాగం ఫౌండేషన్ చైర్మన్ నాగం వర్షిత్‌రెడ్డి, మరియు కన్మంత ఫౌండేషన్ చైర్మన్ కన్మంత శ్రీదేవిరెడ్డి హాజరయ్యారు. యోగ సాధన కార్యక్రమం యోగ గురువు కరుణాకర్ మరియు వివిధ సంస్థల యోగ గురువుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జెల్లెల వెంకట్ యాదవ్ మరియు యోగ గురువులు సాధకులు విద్యార్థిని విద్యార్థులు మరియు పట్టణ ప్రజలందరూ పాల్గొన్నారు. యోగ గురువులు సమాజంకు చేస్తున్న సేవలు గాను వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. యోగ గురువులు రాపోలు వెంకటేశ్వర్, పున్న వెంకటేశ్వర్లు, జినుగు వెంకట్‌రెడ్డి, గురూజీ జ్యోతి మాతాజీ, శివ గురూజీ కోట్ల సైదులు, బ్రహ్మచారి గురూజీ, నాగేశ్వర్‌రావు గురూజీ, సంధ్యాగురూజీ, బజరంగ్ గురూజీ, ప్రవీణ్ కుమార్ గురూజీ, మంజునాథ్ గురూజీ, హైమావతి గురూజీ, నాగార్జున గురూజీ, బండమీద అంజయ్య గౌడ్, మల్లిఖార్జున్ తదితరులు అందర్నీ సన్మానించడం జరిగింది.

# శరీరాన్ని, మనస్సును ఏకం చేసే యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిట్యాల రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త)

శరీరాన్ని, మనస్సును ఏకం చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు యోగా ఎంతగానో దోహదం చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ అన్నారు. 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో బుద్ధుడు యోగాసనాలు వేయించి బ్రసిక, మెడిటేషన్, ప్రాణాయామం, సూర్య నమస్కారాల సాధన చేయించి యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. రవిశంకర్ గురూజీ కనుగొన్న సుదర్శన క్రియను ప్రతినిత్యం సాధన చేయడం వలన మనలోని ఒత్తిడిని దూరం చేసి



ఉల్లాసవంతమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. ఈ కోర్సుతో మనలోని ఒత్తిడిని పారదోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని, జీవశక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ యోగా చేయడం వలన శరీరాన్ని ఉత్సాహంగా ఉంచడంతో పాటుగా ప్రాణాయామం, ధ్యానం చేయడం వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుగ్గోజు రామలింగాచారి, ఎస్ఎంసి వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఉపాధ్యాయులు లోకేందం రెడ్డి, శకుంతల, లచ్చిరెడ్డి, రాంభూపాల్, కైలాసం, జ్ఞానేశ్వర చారి, నాయకులు గంజి గోవర్ధన్, పాకాల దినేష్, ధనుంజయ, మర్రి హరీష్‌రెడ్డి, ఆనగంటి తిరుమలేష్, గుండెబోయిన నర్సింహా, కాటం సందీప్, ఈరటి తేజ, బత్తుల శివ, ఆనగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు బలవన్మరణం

చిట్యాల రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త)



ఉరి వేసుకుని యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని బొంగోనిచెర్వు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎలిమినేటి వినయ్‌రెడ్డి హైద్రాబాద్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసి గత మూడేళ్లుగా ఊర్లోనే ఉంటూ వ్యవసాయం చేసు కుంటున్నాడు. బుధవారం వ్యవసాయ పనులకు వెళ్తున్నానని తల్లి మంగమ్మ కు చెప్పి ఇంటి నుండి వెళ్లాడు. మధ్యాహ్నం దాటినా భోజనానికి ఇంటికి రాకపోవడంతో అతని తల్లి అక్కడకు వెళ్లి చూడగా వినయ్‌రెడ్డి(25) చెట్టుకు ఉరి వేసుకుని అప్పటికే చనిపోయి ఉన్నాడు. మృతికి గల కారణాలు ఇంకా తెలియలేదు. సుమారు 13 ఎకరాల పొల ఉందని, ఆర్థిక ఇబ్బందులు కూడా లేవని స్థానికులు చెబుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత పదేళ్ల క్రితం అతని మహేందర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రవి తెలిపారు.

## ఉత్తమ పాఠశాలగా అంబేద్కర్‌నగర్ ఎస్ఎంసి

కట్టంగూర్, జూన్ 21 (ప్రభాతవార్త)



మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో ఉత్తమ పాఠశాల యాజమాన్య కమిటీగా ఎంపికచేసి అవార్డును అందజేసింది. ఈమేరకు జిల్లాలోని ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల పెంపకందారుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజుయాదవ్,డిఈఓ బిక్షపతి చేతులమీదుగా ఈ ఉత్తమ అవార్డును మేడి శంకర్‌తోపాటు, హెచ్ఎం నాయిని ఇందిరాదేవిలు అందు కున్నారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ తమ పాఠశాలకు ఈ అవార్డు రావడంతో తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

## ప్రతి ఒక్కరికి యోగా అవశ్యం

కట్టంగూర్, జూన్ 21 (ప్రభాతవార్త)



నేటి ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి యోగా, ధ్యానం చేయడం ఎంతో అవశ్యమని మండలంలోని దుగినవెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరారెడ్డి పేర్కొన్నారు.బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల యందు నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యత, విశిష్టత, యోగా చేయడం వలన కలిగే లాభాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిట్టపల్లి మురళయ్య, రాంమోహన్, శ్రీనివాస్, వెంకటరెడ్డి, లలితాజ్యోతి, లీలావతి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఐతగోని సైదులుగౌడ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న వెన్నెల కుప్పలు పుస్తకావిష్కరణ

చిట్యాల రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త)

ప్రముఖ సంగీత విద్వాంసులు, కవి, రచయిత డాక్టర్ ముడుంబై పురుషోత్తమా చార్య రచించిన వెన్నెల కుప్పలు అనే బాలల గేయాల పుస్తకా విష్కరణ ఈ నెల 23వ తేదీన మండల పరిధిలోనిఒ వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు సృజన సాహితి అధ్యక్ష, కార్యదర్శులు పెరుమాళ్ల ఆనంద్, సాగర్ల సత్తయ్యలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వాగ్గేయకారుడు డాక్టర తండు కృష్ణ కౌండిన్య, ప్రముఖ కవయిత్రి ఉప్పల పద్మ హాజరవుతున్నట్లు తెలిపారు. సాహిత్యం, పాటలపై ఆసక్తి గల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

డిండి, జూన్ 21 (ప్రభాతవార్త)



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా డిండి మండల కేంద్రంలో చెన్నకేశవ స్వామి దేవాలయం నందు యోగ సాధన చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ భయ్యా మల్లయ్య మాట్లాడుతూ మానసిక వికాసం, శారీరక దృఢత్వం కేవలం యోగతోనే సాధ్యమని యావత్ ప్రపంచం విశ్వసించిందన్నారు. అందరికీ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ,సుజాత, గుర్రం రాములు, హనుమాండ్ల కేశవులు,ఎలకుర్తి జైపాల్, ఎలకుర్తి మల్లేష్. బాదమోని శ్రీనివాస్‌గౌడ్, పొలం లక్ష్మణ్, పున్న దినేష్, గుర్రం సురేష్. శేఖర్, సంధ్య పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాదినోత్సవం

డిండి, జూన్ 20 (ప్రభాతవార్త)



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలో ర్యాలీ నిర్వహించడం అనంతరము పాఠశాల ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. తదనంతరము వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,గత సంవత్సరము విశేషంగా రాణించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కందేటి చంద్రశేఖర్, స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న,చైర్మన్ శ్రీమతి జబీన్ ఖలీమ్, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సతీష్‌చంద్ర, ప్రిన్సిపాల్ కర్ణాకర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతికి కాటం నివాళి

చిట్యాల రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త)



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన జాల మల్లయ్య(65) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం బుధవారం గ్రామంలోని నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో నర్రా వేణురెడ్డి, ఏర్పుల పరమేష్, నరేందర్‌రెడ్డి, బెల్లం ప్రవీణ్, పవన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఎస్ఐ ప్రభాకర్‌కు ఘన సన్మానము

చౌటుప్పల్, జూన్ 21 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి ఇటీవలే సిఐగా పదోన్నతి పొంది బదిలీ అయిన ప్రభాకర్‌ను చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ ఘనంగా సత్కరించి అభినందించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన వేడుకల్లో పోలీసు సిబ్బంది శాలువాలు వేసి సత్కరించి సన్మానించారు.



## చెరుకుపల్లిలో విద్యార్థుల ర్యాలీ

డిండి, జూన్ 20 (ప్రభాతవార్త)

తెలంగాణ దాశబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లిలో విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగుల దుస్తులు ధరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ వెంకటేష్, గ్రామ సర్పంచి సుధామణి వెంకటరెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ అనసూయ,గ్రామ సెక్రటరీ యాదగిరి, ఉపాధ్యాయులు జయరాజు, సృజన, రమాదేవి, వేణు, ప్రభావతి, ధనమ్మ, లాల్ సింగ్, లెనిన్ బాబు, శైలజ విద్యార్థులకు నోట్ బుక్ లు, యూనిఫామ్ అందజేశారు.

## యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిట్యాల రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త)



యోగా సాధన చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏసీడీపీవో వెంకటమ్మ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో మెడిటేషన్, యోగాసనాలు సాధన చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సాధన చేయాలని, యోగాతో అనారోగ్య సమస్యలు తొలగిపోయి శ్వాస, గుండె సంబంధిత అవయవాలు చక్కగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నవనీత, కవిత, ప్రభుత్వ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని దేవాలయాల అభివృద్ధి

**-హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

*మేళ్ళచెరువు జూన్ 21 (ప్రభాతవార్త)*





తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా మండలకేంద్రమైన మేళ్ళచెరువులోగల శ్రీఇష్టకామేశ్వరి శ్రీస్వయంభు శంభు లింగేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం జరిగిన ఆధ్యాత్మిక దినోత్సవం, ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, లక్ష్మీగణపతి హోమములు, రుద్రహోమములు, చండీ హోమములు, మహా పూర్ణాహుతి, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని, ధూప దీపనైవేద్య పథకం ద్వారా 3,675 ఆలయాలలో ప్రతినెలలో రూ.6వేలు అందజేస్తున్నామని, బ్రాహ్మణ పరిషత్ ద్వారా బ్రాహ్మణులకు, అర్చకులకు అనేక పథకాలు అందిస్తున్నామని, ఇమాంలకు, పాస్టర్లకు గౌరవభృతి అందజేస్తున్నామని, 010 ద్వారా అర్చక ఉద్యోగులకు వేతనాలు అందిస్తున్నామని, బతుకమ్మ, బోనాల పండుగలను రాష్ట్ర పండుగలా గుర్తించామన్నారు. సుమారు రు. 2 కోట్లతో మేళ్ళచెరువు శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయాన్ని గొప్పగా అభివృద్ధి చేసామని, మహా శివరాత్రి ఎద్దుల పందేలకు ఉపయోగపడేవిధంగా ఇండోర్‌స్టేడియం నిర్మాణం చేయిస్తామని, ఆలయం ముందు గల భూమిని కొనుగోలు చేసి కోనేరు ఏర్పాటు చేసి స్వయంభు ఆలయాన్ని ఇంకా గొప్పగా తీర్చిదిద్దుతామని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. నియోజకవర్గంలోని 41 దేవాలయాల అర్చకులకు ధూప దీప నైవేద్య పథకం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే శానంపూడికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే శానంపూడికి వేద ఆశీర్వాదం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపివో యాదయ్య, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భాను కిరణ్‌శర్మ, పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, షేక్ ఇమ్రాన్, ముడెం రామలింగారెడ్డి, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీను, ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్, ఎస్ఐ సురేష్‌యాదవ్, శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, బుస్సా లక్ష్మీశ్రీనివాసరావు, కమతం సత్యనారాయణ, కొండారెడ్డి, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు, అనేకమంది ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అర్చకులు, బ్రాహ్మణ సంఘాల, అర్చక సంఘాల పెద్దలు, అన్నమయ్య భజన మండలి, వేపలమాదారం భజన మండలి సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి ఆయువు యోగా

*నేరేడుచర్లటౌన్ జూన్ 21 (ప్రభాతవార్త)*





సంపూర్ణ ఆరోగ్యానికి ఆయువు యోగా అని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, ఎంపిడివో శంకరయ్యలు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుండి పట్టణ ప్రధాన కూడలి వరకు 2కె రన్ నిర్వహించి మానవహారంగా ఏర్పడి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీరము, మనసును అనుసంధానించి మానవుని శారీరక, మానసిక వికాసానికి యోగా దోహదపడుతుందని, ఆరోగ్య, ఆనందమయ సమాజనిర్మాణానికి యోగా చక్కని మార్గమని, ప్రతి ఒక్కరు యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. ప్రతినిత్యం యోగాను పాటిస్తే రోగనిరోధకశక్తి ఏర్పడుతుందని, మానవతా సంక్షేమం, ప్రేమ, కరుణ, ఐక్యత యోగాతో ఏర్పడుతుందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ మానవుని శారీరక, మానసిక రుగ్మతలకు యోగా దివ్య ఔషధంలా పనిచేస్తుందని ప్రపంచానికి భారత్ అందించిన గొప్పవరం యోగాఅన్నారు. యోగా శిక్షకులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వీరయ్య, మాశెట్టి మోహన్, తాటికొండ శ్రీనివాసరెడ్డి, ఉపేందర్‌లు యోగా పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతలు యోగా ప్రాధాన్యతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చల్ల ప్రభాకర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస రావు, కోశాధికారి జిలకర రామస్వామి, డైరెక్టర్స్ కర్రి సూరిబాబు, ఊటూకూరు నటరాజ్, ఉప్పల పులయ్య, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉప్పల కృపాకర్, నిమ్మగడ్డ సుబ్బారావు, ఆర్.వెంకట రమణారెడ్డి, గొల్ల సుధాకర్, చిత్రం విశ్వనాథం, వీరమళ్ల సత్యనారాయణ, గరినె ప్రసాద్, లింగనబోయిన రామకృష్ణ, సోమశేఖర్, మల్లయ్య, పులిజాల రమణారావు, కుంకు మోహన్‌రావు, పొనుగోటి జంగారావు, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, కందిబండ రవిమోహన్‌రెడ్డి, జింకల భాస్కర్, శంకర్‌రెడ్డి, వెంకటకృష్ణ

## జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి**

*నేరేడుచర్లటౌన్ జూన్ 21 (ప్రభాతవార్త)*



ప్రతి ఒక్కరు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయసాధన కోసం కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొణతం ఆదిరెడ్డి, బొద్దుపల్లి సుందరయ్య, బుడిగె చంద్రయ్య, హరిబాబు, కొమ్మరాజు వెంకట్, గోపగాని మారయ్యగౌడ్, ఇంతియాజ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సిఎంఆర్ఎఫ్

*నేరేడుచర్లటౌన్ జూన్ 21 (ప్రభాతవార్త)*



నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తుందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌లు అన్నారు. బుధవారంనేరేడుచర్ల పట్టణానికి చెందిన పలువురికి రూ.1.2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైది రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తూ ఆపన్నహస్తాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధితో కార్పోరేట్ వైద్యం పొందుతూ ప్రాణాలు కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు, బొద్దుపల్లిసుందరయ్య, నరేష్, రాజేష్, శ్రీను, గోపగాని మారయ్య, భిక్షం,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ప్రతి నిత్యం యోగా చేయాలి

*మేళ్ళచెరువు జూన్ 21 (ప్రభాతవార్త)*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్‌కాలనీలో గల లిటిల్ స్కాలర్‌స్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా యోగా, ధ్యానం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాంట్‌హెడ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రామచంద్రమిషన్ యోగా గురువు విజయ వరలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి నిత్యం యోగా, ధ్యానం చేయాలని, యోగా వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈకార్యక్రమాలలో జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావుతోపాటు ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భారీ సంఖ్యలో కాలనీ కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## మేదర బహిరంగ సభను జయప్రదం చేయండి

*నేరేడుచర్లటౌన్ జూన్ 21 (ప్రభాతవార్త)*



రాష్ట్ర మేదర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25న సిద్ది పేటలో నిర్వహించే మేదర సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా మేదర సంఘం అధ్యక్షుడు సులువ యాదగిరి కోరారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా మహేంద్రుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని మేదరులందరు బహిరంగసభకు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో మేదర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన మల్లయ్య, కోశాధికారి కల్లూరి తిరుపతయ్య, పేర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ

*కోదాడ రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని దొంగలకుంట గోపాలమిత్ర పరిధిలో దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఏ ఈవో డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి దూడలను పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా దూడలకు సామూహిక నట్టల నివారణకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు నాగేంద్రబాబు, వీరారెడ్డి, సురేంద్ర, విఎల్‌వో వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ ముత్తవరపు ఆండ్రజ్యోతి రవి, పిఎసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, గ్రామ పెద్దలు, సూపర్‌వైజర్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# సర్వేజనా సుఖినోభవంతు

*భువనగిరి, ప్రభాతవార్త :*
భువనగిరి జిల్లా కేంద్రం లో గల పచ్చలకట్ట సోమ లింగేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా నిర్వ హించిన తెల ంగాణ ఆ ధ్యాత్మిక దినోత్సవ వేడుకకు హాజరై ఆలయంలో స్వామివారికి అభిషేకాలతో పాటు హోమ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషదాయకమని, తెలంగాణ రాక ముందు ఇలాంటి కార్యక్రమాలు మనం ఎన్నడూ కూడా నిర్వహించుకోలేదని, గత ప్రభుత్వాలు దేవాలయాల్లో దూప దీపాలకు నిధులు ఇవ్వడం చాలా తక్కువని ముఖ్యమంత్రి రాగానే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామి దేవాలయాన్ని కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. యాదాద్రిలో మరో తిరుపతి లాగా అవుతుందని మనం కలలో కూడా ఊహించలేదని, దీనికి కారణం మన నిత్యకృషివలుడు, అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. చిన్ని చిన్న గ్రామాల్లో ఉన్నటువంటి దేవాలయాల్లో కూడా నిత్యం దూప దీపాలు పెరగాలని ప్రతి దేవాలయానికి నిధులని ఇచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు. దీనితో పాటుగా బ్రాహ్మణులకు గౌరవ వేతనం కింద రూ.10వేలు జీతభత్యం ఇస్తారని బ్రాహ్మణులు ఎవ వ్వరూ కూడా ఊహించలేదని, ప్రతి ఒక్క మతాన్ని బలో పేతం చేయ ఎడంలో కే సిఆర్ ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్. జడల అమరేందర్‌గౌడ్, రైతు సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, జడ్పీటీసీ సుబ్బారు, బీరు మల్లయ్య, జడ్పీసీఈవో కృష్ణారెడ్డి, ఆలయ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, ధర్మకర్తలు పాల్గొన్నారు.



# ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతాల్లో యోగా ఒక్కటి

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*



అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా భూధాన్‌పోచంపల్లిలో స్థానికులు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమంలో పాల్గొని పలు యోగాసనాలు చేయడం జరిగింది. గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ .. ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుతాల్లో యోగా ఒకటని, మనిషి మానసిక, శారీరక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను జూన్ 21 రోజున అంతర్జాతీయ యోగ దినోత్సవం పాటిస్తున్నాయని అన్నారు. మనస్సును, శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మిక తాదాత్మ్యం అందించేదే యోగా అని చెబుతారని, భారతదేశంలో వేద కాలం నుండి యోగ ఉందని ప్రాచీనగ్రంధాలు చెబుతున్నాయని వివరించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధాని నరేంద్రమోడీ ఐక్యరాజ్యసమిఇ సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుటకు గురించి ప్రతిపాదన చేయించారని గూడూరు నారాయణరెడ్డి ప్రధాని నరేంద్రమోడీని కొనియాడారు. తదానంతరం యోగా కార్యక్రమ కమిటీ ఆధ్వర్యంలో నారాయణరెడ్డిని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క క్రిష్ణ, బీపీ మండల అద్యక్షులు చొక్కా రెడ్డి, బిజేపీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సీనియర్ నాయకులు బస్వలింగం, రాష్ట్ర చేనేత సెల్ ఏన్నం శివ, ఏలే శ్రీనివాస్, బస్వయ్య, యాదగిరి, యోగా నిర్వహక సభ్యులు సంధ్య, పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడుపరాదు

*వలిగొండ, ప్రభాతవార్త ::*



ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడిపితే చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి (ఎంవీఐ) సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం వాహనాల తనికీలో భాగంగా పట్టణంలోని స్కూల్ బస్సులను తనిఖీ చేయగా సారక గాయత్రి ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన రెండు స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. ధృవ పత్రాలు సరిగ్గా లేనందున స్కూల్ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి వాహనాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా ఎంవీఐ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. ప్రతి రోజు విద్యార్థులను పాఠశాలలో తీసుకువెళ్ళే బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరిగా ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బస్సులను నడపాలని సూచించినా పట్టించుకోకపోవడంతో తనిఖీలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఫిట్‌నెస్ కలిగిన బస్సులనే నడపాలని, లేని యెడల తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మంటల్లో వైన్ షాపు దగ్ధం

### - పేలిన సిలిండర్లు.....తప్పిన పెను ప్రమాదం
### - కాలి బూడిదయిన 20లక్షల సరుకు

*గరిడేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త*

పంట పొలాల్లో పెట్టిన మంటకు వైన్ షాపు బలైపోయింది. కారుచిచ్చులా వ్యాపించిన మంటలు వైన్‌షాప్ చుట్టు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మిర్యాలగూడ రోడ్డుల్లో పంటల పొలాల్లో ఏర్పాటుచేసిన వైన్ దుకాణం పొలాల్లో పెట్టిన మంటల కారణంగా బుధవారం దగ్ధమైంది. గరిడే పల్లిలో మంజూరైన లక్ష్మీనర్సింహా అనే మద్యం దుకాణం ప్రమాదవశాత్తు కాలిపోయింది. సుమారు 20లక్షల సరుకు కాలిబూడిదయినట్లు సమాచారం. వైన్ షాపు నిర్వాహకులు అక్కడే ఉన్న సమయంలోనే ఈసంఘటన చోటుచేసుకుంది. మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి పలితం దక్కలేదు. విషయం తెలుసుకున్న గరిడే పల్లి ఎస్ఐ వెంకటరెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వైన్ షాప్ పక్కనే ఏర్పాటుచేసిన సిట్టింగ్ రూం మొత్తం దగ్ధమైంది. సిట్టింగ్ రూం కొంతభాగం గుడెసె వేయటంతో మంటలు త్వరగా వ్యాపించి తగులబడిపోయింది. సిట్టింగ్ రూంలో మద్యం సేవించే వారికి తినుబండారాలు సరఫరా చేసేందుకు ఏర్పాటుచేసిన వంటరూంలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. దీంతో పాటు





వైన్‌షాప్‌లో ఉన్న కంప్రెషర్‌తో కూడిన రిఫ్రిజరేటర్లు మూడు ఉన్నాయి ఇవికూడా మంటలు వ్యాపించడంతో పేలిపోయాయి. ఈసమయంలో పెద్ద శబ్దం రావడంతో పాటు మంటలు ఉవ్వేత్తున లేచిపడి భయానక వాతావరణం కనిపించింది. వైన్‌షాప్‌కు మంటలు వ్యాపించడంతో సిట్టింగ్ రూంలో ఉన్న మద్యం సేవిస్తున్న వారు భయంతో పరిగెత్తి బయటపడటంతో ఊపిరి పీ ల్చుకున్నారు. దీంతో పెను ప్రమాదమే తప్పింది. సంఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషిః ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 21:*

దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్లుతందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవంగరం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ స్వయంభూసొమేశ్వరస్వామి అలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో కొత్తగా 14 తండాలను నిర్మించామని పేరూరుకు 50 లక్షలు, మారేపల్లికి 80 లక్షలు, ముప్పారంకరు 50 లక్షల నిధులను మంజూరు చేశామని అదే విధంగా ప్రభుత్వం దూప, దీప, నైవేద్యాల కింద 10వేల రూపాయలు పూజారులకు 6వేల రూపాయల గౌరవ వేతనం చెల్లిస్తుందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 1800 అలయాలు ఉంటూఏ నేడు 6014 అలయాలు ఉన్నాయన్నారు. అలయాలు నిర్మించుకోవడానికి 10 లక్షల రూపాయలు ఇస్తున్న ఘనత కేసీఅర్‌ది అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని 25 మంది పూజారులకు దీప, దూప, నైవేద్యం కింద నియామక పత్రాలను అందజేశారు. అంతకు ముందు అక్కడ



నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైరన్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాలిటీ చైర్మన్లు వెంపటి పార్వతమ్మశంకరయ్య, కర్ణ అనూషశరత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, బహునూతల నరేందర్, యడవల్లి మహేందర్‌రెడ్డి, దూళిపాల రామచంద్రయ్య, నల్లగొండ సుధాకర్, మంద రఘువీర్, బ్లిప, రాయనబొఓయిన రామలింగయ్య, కర్ణ బ్రహ్మారెడ్డి,



కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, చాపల సైదులు, సుధారాణి నాగరాజు, వెంకట్‌నారాయణ, అంబడి నాగిరెడ్డి, మేరెడ్డి వెంకట్‌రెడ్డి, సంధ్యరామునాయక్, గోనే నరేందర్‌రావు, రవీందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు పోషం శ్రీనివాస్‌రెడ్డి, చల్లా మట్టారెడ్డి, బైరెడ్డి వెంకట్‌రెడ్డి, దొరేపల్లి వెంకన్న, భూషరాజుల కృష్ణయ్య, సైదాచారి, జింకల ప్రసాద్, కొంగరి రమణయ్య, రెడ్డిపల్లి జానకిరాములు, మాధ ధనలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి చేయూతను అందించిన మంత్రి

పెన్‌పహాడ్, జూన్ 21, ప్రభాతవార్త:
మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన రణపంగ వెంకటేశ్వర్లు పెద్ద కుమార్తె రణపంగ గౌతమి గత సంవత్సరం అగ్రికల్చర్ పీజీ కోర్సో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచింది కానీ పేదరికం అడ్డు రావడంతో పీజు కట్టడానికి ఆర్థిక సోమత లేక ఇబ్బంది పడుతుండగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి తన మాతృమూర్తి గుంటకండ్ల సావిత్రమ్మ పేరున ఏర్పాటు చేసిన సావిత్రమ్మ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినికి అగ్రికల్చర్ పీజీ చదువుకు అయ్యే ఖర్చును అందిస్తామని గత సంవత్సరం ప్రకటించిన హామీలో భాగంగా నాలుగవ సెమిస్టికి చెల్లించవలసిన పీజును బుధవారం మంత్రి తన క్యాంప్ కార్యాలయంలో విద్యార్థికి గౌతమికి చెక్ రూపంలో అందించారు. ఈ సందర్భంగా గౌతమి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్,



గ్రంథాలయ శాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు రణపంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలి

ఆలేరు, జూన్ 21, ప్రభాతవార్త:
ఇటీవల కురిసిన వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం వెంటనే అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పట్టణ కేంద్రం కేజేఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అమ్మిన పంటకు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేయలేదని, రైతులు వర్షాకాలం పంట సాగు చేయడానికి డబ్బులు లేక వడ్డీ వ్యాపారుల చుట్టు తిరుగుతూ ఇంతకు ముందు పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక నానా ఇబ్బందులకు రైతులు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ రైతుల తరపున ఉద్యమం చేపాడుతామని అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వ ధనంతో ఉత్సవాలు నిర్వహిస్తూ కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి వాడుకొంటున్నారని



ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, ఆలేరు రూరల్ మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర గౌడ్, ఆలేరు పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ సంగు బూపతి, బీజేపీ నాయకులు తోట మల్లయ్య, బందెల సుభాష్, పులిపలుపుల మహేస్‌గౌడ్, నంద గంగేష్, అయిలి సందీప్‌గౌడ్, కుర్మిండ్ల రాజు, కంతుల శంకర్, వెంకయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పెన్‌పహాడ్, జూన్ 21, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని లింగాల జెడ్‌పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఏకరూప దుస్తులను సర్పంచ్ మామిడి వెంకన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకొని ఉన్నంతంగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. అంతకు ముందు గ్రామంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యా దినోత్సవం సందర్భంగా వ్యాచరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసుదన్‌రెడ్డి ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, శ్రీశైల, శోబన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సవం

ఆత్మకూర్ఎస్, జూన్ 21, ప్రభాతవార్త:



మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జెల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ మండల గ్రామ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి మండల ఎంఈఓ దారాసింగ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో డిజిటల్ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని దేశానికి మన రాష్ట్రానికి సేవలు అందించాలని కొనియాడారు. అనంతరం పాఠశాలలో 9.5 జీపీఏ సాధించినటువంటి విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ రమేష్, ఆర్ వెంకన్న, డి. శిల్పారాణి, కె. శ్రీనివాస్, పాండవుల బిక్షపతి, ఎం. సైదులు, ప్రసన్న, కవిత, ఆలీబాబా, చక్రపాణి, సుదర్శన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయడం ఒక దివ్యౌషదం

ఆలేరు, జూన్ 21, ప్రభాతవార్త:
యోగ చేయడం ద్వారా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ సందర్భంగా ఆలేరు సోషల్ మీడియా ద్వారా యోగా దినోత్సవం విజయవంతం చేయాలని సీఎస్‌సీ నిర్వాహకులు పటేల్ వంశీరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దూడల వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి రోజు యోగాసనాలు చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. యువతను ఎంతగానో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎన్నో సహాయ, సహకారాలు



కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా పటేల్ వంశీ రెడ్డి అందిస్తున్నారు. అనంతరం యువకులకుక బిస్కెట్, మజా ప్యాకెట్ అందజేశారు.

# వేముల మహేందర్ రెండవ వర్ధంతి వేడుకలు

ఆలేరు, జూన్ 21, ప్రభాతవార్త:



సీపీఎం మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వేముల మహేందర్ రెండవ వర్ధంతి వేడుకలు సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ఏసీ రెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ సీపీఎం పార్టీకి పేదలకు కామ్రేడ్ మహేందర్ అన్న చేసిన సేవలు మరవలేనివని మహేందర్ అన్న ఎప్పుడు ఆలోచించినా పార్టీ గురించి వ్యవసాయ కార్మికుల గురించి పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాల కోసం పోరాటాల గురించి మాట్లాడే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ మోడీ చంద్రశేకర్, సీఐటీయు మండల కన్వీనర్ మునిగిరి రమేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, ఘనగాని మల్లేష్, చిన్న రాజేష్, దండు నాగరాజు, మహేష్, ఎండీ ఆజం తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి

## కాంగ్రెస్ నాయకుల సంతాపం



పెన్‌పహాడ్, జూన్ 21, ప్రభాతవార్త:
మోటార్ సైకిల్ ఢీకొని బలమైన గాయలై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మోరసకుంట తండా గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దారావత్ శంకర్(55) తన సొంత పనులపై పెన్‌పహాడ్ గ్రామానికి వెళ్లి కాలినడకన తిరిగి వస్తుండగా మావారం గ్రామ శివారులో రైస్ మిల్ వద్దకు రాగానే సూర్యాపేట నుండి గరిడేపల్లి వెళ్తున్న టీఎస్ 29 ఎం 5971 నెంబర్ గల ద్విచక్ర వాహనదారులు అతి వేగంగా అజాగ్రత్తగా వాహనంతో శంకర్‌ను బలంగా ఢీకొట్టడంతో తలకు ఇతర చోట్ల బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 ద్వారా సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి ఇంటికి తీసుకెళ్లమని తెలియజేయడంతో రాత్రి సమయంలో తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో నారెట్‌పల్లి వద్దకు రాగానే మృతి చెందారని మృతునికి భార్య ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు దారావత్ భరత్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

**శంకర్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం**
శంకర్ మృతి పట్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు బుధవారం సంతాపం తెలిపారు. మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుబూతి వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, జూన్ 21, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం ఇనుపాముల గ్రామంలోని శ్రీ పచ్చల సోమేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి అభిషేక కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఒకనాడు ఆధ్యాత్మికతకు ఆలవాలంగా వెలుగు వెలిగిన దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో సమైక్య పాలనలో దీపాలు అలుముకున్నాయని, పట్టించుకునే పాలకులు లేక ప్రాశస్త్యాన్ని కోల్పోయే స్థితికి చేరుకున్నాయని తెలిపారు. కానీ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలయాలకు పునర్జీవం పోశారని, చిన్న గుడి నుంచి పెద్ద ఆలయాల వరకు ధూపదీప నైవేద్యం పథకాన్ని వర్తింపజేస్తూ వెలుగులు నింపుతున్నారని వెల్లడించారు. అటు మైనార్టీ ప్రార్థనా మందిరాలకు సైతం పూర్వవైభవం తెచ్చారని సర్వమతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ సర్వమత సామరస్యాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కృషితో రాష్ట్రంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని తెలిపారు. ధూపదీప నైవేద్య పథకం ద్వారా ఆలయ అర్చకులకు 6వేల నుండి 10 వేల రూపాయలు వేతనాన్ని పెంచుతూ సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో 27 ఆలయాలలో దూపదీప నైవేద్య పథకం అమలు అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి కేతేపల్లి జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత సురేష్, కేతేపల్లి మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు బడుగుల శ్రీనివాస్ యాదవ్, నకిరేకల్ జెడ్పిటిసి మాధ ధనలక్ష్మి నగేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి, మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు ఇనుపాముల గ్రామ సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, శివాలయం చైర్మన్ కాను యాదగిరి గౌడ్, ఉప సర్పంచ్ చింతలూరు గోపాల్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మీసాల రాగిణి, కేతేపల్లి మండల ఉపాధ్యక్షులు బొత్స అరవింద్ మరియు మండల నాయకులు పాశం ప్రభాకర్ రెడ్డి, బత్తుల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటి డైరక్టర్ గునుగుంట్ల సత్యనారాయణ గౌడ్, శేష గుణి వెంకన్న, సైదులు, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.



# యోగాతో మానసిక ప్రశాంతత

దేవరకొండ, 21జూన్,(ప్రభాతవార్త):

ప్రతి ఒక్కరూ యోగా ఆచరించడంద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్ భవన్‌లో ఎమ్మెల్యే యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల జీవన ప్రమాణం మెరుగవుతుందని, అనేక శరీర రుగ్మతల బారిన పడకుండా ఆరోగ్యగా ఉండవచ్చని అన్నారు.యోగా వల్ల మానసిక,దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని, ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని కోరారు. ప్రజలంతా ప్రతి రోజూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని,పిల్లలకు కూడా నేర్పించాలని సూచించారు. యోగాతో విద్యార్థుల్లో చురుకుదనం, జ్ఞాపకశక్తి మెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌టివి, ఎర్ర రాజు, రమావత్ తులిసిరామ్, తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, జూన్ 21 (ప్రభాతవార్త :

యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొని అనంతరం జెడ్పిహైస్కూల్‌లో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలలో యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల యవ్వనంగా ఉంటారని, అనేక శారరక రుగ్మతల బారిన పడకుండా ఉంటామన్నారు. ప్రస్తుతం 30 ఏళ్ళ వయస్సు నుండి అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, యోగా చేయడంతో మానసిక, దీర్ఘకాలిక వ్యాదులు సైతం దూరమవుతాయన్నారు. పిల్లలకు కూడా యోగా అలవాటు చేయడం వలన చరుకుగా ఉంటారని, చదువులో రాణిస్తారన్నారు. ఈ కార్యాక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, యోగా గురుజి మిర్యాల చల్మరాజు తదితరులు ఉన్నారు.





**శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే :**

నకిరేకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా నకిరేకల్ పట్టణానికి చెందిన కందాళ శోభారాణి శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కందాళ శోభారాణి శ్రీనివాస్‌రెడ్డిలను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శాలువలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు తదితరులు ఉన్నారు.

**మజీద్‌లో ఎమ్మెల్యే ప్రార్థనలు :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం పురస్కరించుకుని నకిరేకల్ మజీద్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాకొండ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ బాలాజీ, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ధార్మిక దినోత్సవం

చిట్యాల, జూన్ 21 (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ధార్మిక ఉత్సవాలను స్థానిక కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జరుపుకున్నారు. దేవాలయ చైర్మన్ షీలా సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలిసి కలిసి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ, ఆలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, పోకల అచ్చాలు, వరకాంతం నర్సిరెడ్డి, జిట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

తుంగతుర్తి 21 (ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిటిసి చెరుకు సృజన రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్నం భోజనం సౌకర్యం కలదని తెలిపారు. తన కుమారున్ని కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా నా సహాయ సహకారాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం కొండగడుపుల యాకయ్య, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

మాద్గులపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త



ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం మాద్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలోని జిల్లా మండల పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు పరిశీలించి పట్టికలను పరిశీలించి ఉపాధ్యాయులు సెలవుల వినియోగాన్ని తగ్గించాలని గ్రామ సందర్శన చేసి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. మధ్యాహ్నం భోజన మెనూ కచ్చితంగా పాటించాలని రుచికరంగా ఉండే విధంగా ప్రధానోపాధ్యాయులు చూడాలని తెలపారు. టైలర్ ఇంచి ఉచిత యూనిఫామ్స్ త్వరగా పాఠశాలకు అందేవిధంగా చూడాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. పాఠశాల యాజమాన్య కమిటీలతో సమన్వయం చేసుకుని మన ఊరు-మన బడి పనులు త్వరగా పూర్తిచేసి ఈ నెలాఖరు వరకు ప్రారంభించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ ఆనంద్‌కుమార్‌లు తదితరులు ఉన్నారు.

# టిఆర్ సభను జయప్రదం చేయాలి

తుంగతుర్తి 21 (ప్రభాతవార్త



ఈ నెల 26న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కోరారు. బుధవారం సూర్యతండా, వెలుగుపల్లి గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి నివేదన సభకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జన సమీకరణకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాకు నాయక్, మామిడి వెంకన్న, బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు, ఎంపిటిసి మట్టపల్లి కవిత కుమార్, ఉప సర్పంచ్ మోదాల పరమేష్, పాల సంఘం చైర్మెన్ యాకుబ్, ఎస్‌ఎంఎస్ చైర్మెన్ గుడిపాటి వీరయ్య, ముత్తయ్య, యాదగిరిరెడ్డి, సోమేష్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలి

వేములపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు శుచిశుభ్రతతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం వేములపల్లి మండలంలోని లక్ష్మీదేవిగూడెం, ప్రాథమిక పాఠశాల, ఆమనగల్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సెలవుల వినియోగం తగ్గించాలని విద్యార్థులు అందరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులతో మాట్లాడి హాజరుశాతం పెంచాలని



పేర్కొన్నారు. ఉచిత యూనిఫామ్స్ టైలర్ నుంచి త్వరగా తెప్పించి విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా పాఠశాల యాజమాన్య కమిటీలతో సమన్వయం



చేసుకోవాలని కోరారు. జులై నుంచి విద్యార్థులందరికీ 250మిల్లీలీటర్ల పోర్టుఫైడ్ రాగి జావ అందించనున్నామని విద్యార్థుల శారీరక ఎదుగుదలకు ఉపయోగపడే పోషకాలు మినరల్స్ ఉండే మధ్యాహ్న భోజన మెనూ అమలు పరుస్తున్నామని తెలిపారు. ఆధునిక హంగు రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, పద్మావతి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

శాలిగౌరారం 21 (ప్రభాతవార్త)



కష్టపడి చదివితే ఉన్నతస్థాయికి ఎదగవచ్చని చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ ఎంగలి రామకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇటుకలపహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రూ.60 వేల విలువ చేసే కంప్యూటర్‌వ జిరాక్స్ స్కానర్ మిషన్‌ను పాఠశాల ప్రదానోపాధ్యాయుడు మాచర్ల యాదయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంగలి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత స్థానం పొందాలన్నారు. తన తండ్రి ఎంగలి అంజయ్య పేరు మీద గ్రామంలో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి స్కూల్ హెచ్ఎం ఏడుకొండలు, విద్యా కమిటీ చైర్మెన్ అంబటి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

తుంగతుర్తి 21 (ప్రభాతవార్త)


ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో వారి పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. అదేవిధంగా మండల కేంద్రంలో విశ్వకర్మ మన్మయ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి,



బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులుసు వెంకటనారాయణగౌడ్, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు గునిగంటి సంతోష్‌గౌడ్, దుర్గయ్య, రవికుమార్, పరమేష్, వెంకటేష్, అనిల్, కటకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

శాలిగౌరారం 21 (ప్రభాతవార్త)



పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలంచ గ్రామానికి చెందిన బి.భిక్షమయ్యకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై పలు దవాఖానాలలో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థికసాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని వెంకన్నగౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, మామిడి సర్వయ్య, చామల మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలి

ఆలేరు, జూన్ 21, (ప్రభాతవార్త):

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంతుల శంకర్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో మండల విద్యాశాఖ ఇంచార్జి చైతన్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో కనీస వసతులు లేవని అదే ఎలాంటి అనుమతులు లేకున్నా డిజిటల్ క్లాస్‌లని అకాడమీ ప్రత్యేక తరగతులు అని అమాయక తల్లిదండ్రులకు మభ్యపెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అదే సమయంలో ఎలాంటి విద్య అర్హత లేని వారిని సిబ్బందిని నియమించి నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల యాజమాన్యం ప్రవర్తిస్తున్న అధికారులు చర్యలు తీసుకోక పోవడం పోచనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో బింగి



బాను, మొరిగాడి ప్రభు, కటకం నరేస్, అరిగే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరిఫ్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటా

వేములపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త)



భారతీయ రాష్ట్ర సమితి మండల సీనియర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం అర్ధరాత్రి మృతిచెందారు. స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్‌రావు బుధవారం మృతదేహాన్ని సందర్శించి ఆరిఫ్ భార్య సల్మాకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్యపడవద్దని అన్ని విధాలా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి మోసిన్ అలీ మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి ఎల్ 14 లిఫ్టు ఛైర్మన్ అమిరెడ్డి శేఖర్‌రెడ్డి రైతుబంధు సమితి అధ్యక్షుడు మాలి శంకర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడు శంకర్ ఉగ్గే మునీశ్వరరావు, వీరయ్య, ఏర్పుల వెంకటయ్య, జడ మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ రూ.10వేలు ఆర్థిక సహాయం

మాడ్గులపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త)



మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలో మంగళవారం పిడుగుపాటుకు గురై మృతిచెందిన కునుకుంట్ల గోపి మృతదేహానికి మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్‌రావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మృతుని తల్లిదండ్రులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి మోసిన్ అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, గ్రామపంచాయితీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి, ఎంపిటిసి యాతం కళింగరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు యాదవ్,చింతచర్ల జానయ్య, మామిడి సైదులతోపాటు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

శాలిగౌరారం 21 (ప్రభాతవార్త)




యోగ మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి.రాగిణి అన్నారు. బుధవారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్లు యోగాలో పాల్గొని యోగా ప్రాధాన్యతను తెలియజేస్తూ పలు యోగాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి శీలం భద్రయ్య, రాచకొండ శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

**చిట్యాల, జూన్ 21 ప్రభాతవార్త**

గతంలో మండలంలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ శివరాంరెడ్డి తెలిపారు. బుధవారం సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో పెద్దకాపర్తి గ్రామంలో పొట్లపల్లి శ్రీధర్‌గౌడ్ తదితరులు ఇంటి తాళాలు పగలగొట్టి రూ. 35 వేల నగదు, రెండు గ్యాస్ సిలిండర్లు, వ ంట సామాగ్రిని దోచుకుపోయిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నల్లగొండ క్లూస్ టీమ్ సహకారంతో ప్రత్యేక బలగాలను తీసుకుని హైద్రాబాద్ మోతీనగర్ కాలనీలో నివసిస్తున్న మహ్మద్ అబ్రా, షేక్ ఇర్ఫాన్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఇ ందులో అబ్రారుద్దీన్‌పై గతంలో 12 కేసులు, ఇర్ఫాన్‌పై 8 కేసులు ఉన్నట్లు గుర్తించారు. జైలు శిక్ష అనుభవించిన వీరు రాత్రి వేళల్లో తాళం వేసిన ఇంటికి దొంగతనానికి పాల్పడుతూ వచ్చిన డబ్బుతో గోవా, పూణె, ము ంబై తదితర ప్రాంతాలకు వెళ్లి జల్సా చేసేవారని తెలిపారు. వీరి వద్ద నుండి ఐదున్నర తులాల బంగారం, వెండి, 32 ఇంచుల టివి, రెండు



గ్యాస్ స్టవ్‌లు, రైస్ కుక్కర్, స్టీల్ క్యాష్ బాక్సు, స్టీల్ బేసిన్ తదితర వస్తువులను స్వాధీనపర్చుకున్నారు. ఈ కేసు చేధనలో సిఐ శిరాంరెడ్డి, ఎస్ఐ రవి, సిఐ జితేందర్‌రెడ్డి, ఎస్ఐ అజయ్, హెడ్ కానిస్టేబుల్ విష్ణు సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలు రైతులకు నష్టపరిహారం అందించాలి

**చిట్యాల, జూన్ 21 ప్రభాతవార్త**

ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలు అందజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైల ం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. బుధవార ం స్థానిక తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. కౌలు రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, పంట నష్టం జరగిన రైతుకు ఎకరానికి రూ. 10 వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులందరికీ విత్తనాలు, ఎరువులు, సబ్సిడీపై అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహ, వివిధ ప్రజా సంఘాల



నాయకులు పామనుగుల్ల అచా ్చలు, నారబోయిన శ్రీనివాసులు, రుద్రారపు పెద్దులు, పల్లపు పెంటయ్య, ఇద్దయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక లాభాలు

**చిట్యాల, జూన్ 21 ప్రభాతవార్త**

యోగాతో శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు అనేక లాభాలు ఉన్నాయని యోగా శిక్షకురాలు చక్రం సంధ్యారాణి తెలిపారు. స్థానిక గ్రీన్ గ్రో పాఠశాలలో యోగా దినోత్సవ ం సందర ్భంగా విద్యార్థులకు యోగాసనాలు ఎలా వేయాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండ వీణ అనిల్‌కుమార్‌రెడ్డి, జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, పోలా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**సెయింట్ మేరీ స్కూల్‌లో:**

స్థానిక సెయింట్ మేరీ స్కూల్‌లో యోగా దినోత ్సవంను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. యోగా గురువు పాండు విద్యార్థులకు యోగాసనాలను వేసి చూపించారు. యోగాతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులు ప్రతి రోజు ఉదయం యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉండాలని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గట్టు అలెగ్జాండర్‌రెడ్డి, మహ్మద్ జమీరుద్దీన్, ఏనుగు దయాకర్‌రెడ్డి, సిలివేరు యాదగిరి, నర్రా భిక్షంరెడ్డి పాల్గొన్నారు.




సిట్ సొల్యూషన్‌లో: స్థానిక సిట్ సొల్యూషన్ కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘణంగా నిర్వహించుకున్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా గురించి తద్వారా వచ్చే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ గంజి శ్రీరామ్, కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే సమగ్రంగా చేపట్టాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట**



ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమగ్రంగా చేపట్టాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం సూర్యాపేట ప ట్టణంలోని పోలింగ్ స్టేషన్ నెం బర్ 103 పరిధిలో ఓటర్లను ఇంటింటి సర్వే నిర్వహిస్తుండగా ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్ బంగారు పద్మను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సదరు పోలింగ్ బూత్‌లో 1137 మంది ఓటర్లు ఉండగా 90 శాతం సర్వే పూర్తిగావించినట్లు పద్మ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు తదితర అంశాలపై నివేదికలను ఈ ఆర్‌వో నెట్ ద్వారా సమర్పించాలన్నారు. పోలింగ్ స్టేషన్ నెంబర్ 44లో అవసరమయ్యే మౌళిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**నాంపల్లి, జూన్ 21 ప్రభాతవార్త**



మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రయోగమే యోగా అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజి స్కూల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీజి స్కూల్‌లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాను క్రమం తప్పకుండా అలవాటుగా మార్చుకోవాలని, ప్రపంచ నలుమూలల దేశాలు భారత్ వైపు చూస్తున్నాయన్నారు. యోగా వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన ్న, పాఠశాల ప్రిన్సిపాల్ బంధనాథం, సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భగత్

**నాగార్జున సాగర్, జూన్ 21, ప్రభాతవార్త:**



నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ జామే మసీదులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకల్లో బుధవారం నోముల భగత్ కుమార్ పాల్గొన్నారు. ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్బాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్(బిన్ని) కోఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, పిడి రాజ్‌కుమార్, నాయకులు షేక్ అన్వరొద్దిన్, హర్షద్, షేక్ సలీం, హాజి, ఏక్బల్, షకీల్, సుభాని, సర్వర్, షబ్బీర్, మసీదు కమిటి సభ్యులు అధికారులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**త్రిపురారం, 21జూన్,ప్రభాతవార్త:**



కారు ,మోటార్‌సైకిల్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చందంపేట మండలం కొత్త తెల్దేవరపల్లికి చెందిన ఎం.లింగయ్య(28) తన మోటార్ సైకిల్‌పై మిర్యాలగూడకు వెళుతుండగా మండల కేంద్రం శివారులో పెట్రోల్ బంకు వద్ద నిడమనూరు నుండి మిర్యాలగూడ వెళుతున్న కారు అతివేగంగా మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో లింగయ్య తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు.

మృతునికి భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు.

## తెలంగాణకోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్

**దేవరకొండ, 21జూన్,ప్రభాతవార్త:**



తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసి,ఆజన్మాంతం బ్రహ్మచారిగా గడిపిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్ వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నేనావత్ శ్రీనునాయక్, జయ ప్రకాశ్ నారాయణ, మహ్మద్ రైస్, చిత్రం ప్రదీప్ ,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం

## రాష్ట్రంలో మతాలన్నింటికి సముచిత ప్రాధాన్యత

ప్రభాతవార్త, సూర్యాపేట

ఆధ్యాత్మికను అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ఏకైక నాయకుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ సంబరాలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో ముందుగా హిందూ, ముస్లిం, మైనార్టీ పెద్దలు బిఆర్ఎస్ ప్రభుత్వ క్షేమాన్ని కోరుతూ సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మతాలన్నింటికి, వర్గాలకు సముచిత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షకుడిగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేశారన్నారు. మతాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఆలయాలను సరికొత్తగా తీర్చిదిద్దారని చర్చిలు, మసీదులకు ఆధునిక హంగులు కల్పించేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. యాదగిరిగుట్ట ఆలయాన్ని చరిత్రలో నిలిచిపోయే సరా ్వంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. దూప దీప నైవేద్య పథకంలో ఆలయాలకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు అర్చకులు, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందిస్తున్నారన్నారు. ఇమామ్, ఫాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చారన్నారు. బ్రాహ్మణ పరిషత్ ద్వారా ఎన్నో సంక్షేమ



కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రార్ధనా మందిరాల్లో సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేశారన్నారు. దేవాలయాల్లో దూప దీప నైవేద్యం కింద 24 మంది అర్చకులకు ప్రొసీడింగ్ లెటర్స్‌ను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర ్మన్ పుట్ట కిషోర్, జడ్పీటీసి భిక్షం, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, కమీషనర్ రామానుజులరెడ్డి, సీపీవో వెంకటేశ్వర్లు, డిడబ్ల్యువో జ్యోతి పద్మ, అధికారులు దయానందరాణి, వెంకటరెడ్డి, మాధవరెడ్డి, విజయేందర్‌రెడ్డి, శంకర్, రామారావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు రూ. 35.50 లక్షల నిధులు విడుదల

మర్రిగూడ, జూన్ 21 ప్రభాతవార్త

మండలంలోని ఆయా అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ నిధుల నుండి రూ. 35.50 లక్షలు మంజూరు అయినట్లు జడ్పీటీసి, జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘం చైర్మన్ నారబోయిన స్వరూపా రాణి రవి ముదిరాజ్ తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మునుగోడు గ్రామపంచాయితీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి రూ. 1.50 లక్షలు, గుండ్లోరిగూడెంలో వాటర్ పైప్‌లైన్‌కు రూ. 1.50 లక్షలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి రూ. 1.50 లక్షలు, కోతులారంలో ప్రాధమిక పాఠశాల ప్రహారీ నిర్మాణానికి రూ. 2 లక్షలు, వాటర్ పైప్‌లైన్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, చీకటి మామిడి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం మరమ్మత్తులకు రూ. 1.50 లక్షలు, కొరటికల్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, ఉన్నత పాఠశాలల మరమ్మత్తులకు రూ. 1.50 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. మునుగోడులోని లక్ష్మీదేవిగూడెం ఎస్సీ స్మశానవాటికలో స్నానపు గదుల మిగులు పనుల కోసం రూ. 5 లక్షలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, స్మశానవాటికలో స్నానపు గదుల నిర్మాణం కోసం రూ.



7.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి అనంతవీణ లింగస్వామి, జంగిలి నాగరాజు, జెట్టి గణేష్. బండారు మల్లేష్ పాల్గొన్నారు.

# తెలంగాణలో దేవాలయంను అభివృద్ధి చేసిన ఘనుడు సీఎం కేసీఆర్

పెద్దఅడిశర్లపల్లి,జూన్ 21,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశలాగా చాటేలా దేవాలయలను అభివృద్ధి చేసిన ఘనుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవి ందర్‌కుమార్ అన్నారు.బుదవారం నాడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆద్యాత్మిక దినోత్సవం సందర్భంగా పిఏపల్లి మండలంలోని కోదండపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్ ఆద్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు,ఆలయంలో వేద పండితుల చేత ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు,అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో దేవాలయలలో సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడ్డ ప్రజలకు స్వరాష్ట్రంలో ఆధ్యాత్మిక చింతన కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సంప్రదాయలకు,ఆలయాలకు, పండుగలకు ప్రాధాన్యం కలిపంచడంతో రాష్ట్రంలో ఆధ్మాత్మిక వైభవం ఉట్టి పడుతున్నది అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో దేవాలయల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్దంగా జరుగుతున్నాయని అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో దేవాలయలలో పనిచేసే అర్చకులకు దూపధీప నైవేద్యం పథకం చేపట్టి అర్చకులకు 6 వేల నుంచి 10 వేల రూపాయులు గౌరవ వేతనాన్ని పెంచిన ఘనుడు సీఎం కేసీఆర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని భూలోక వైకుంఠం యాదగిరి దివ్యక్షేత్రాన్ని అద్భుతమైన శిల్పకళతో యాదాద్రి దేవాలయ పునర్నిరా ్మణాం చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు యల్గొరి వల్లపురెడ్డి,మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్,ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్,వైస్ ఎంపీపీ అర్వపల్లిసరిత నర్సి ంహ్మా, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి, తోటకూరి పరమేష్,సర్పంచుల ఫోరం మండల అద్యక్షులు మునగాల అంజిరెడ్డి,స్థానిక సర్పంచ్ మైనం రాణివెంకటయ్య,ఎంపిటీసీ మైనం సంధ్యజానయ్య,ఎంపిడివో మోహన్‌రెడ్డి,తహశీల్థార్ లాలుబహుదూర్‌శాస్త్రి సర్పంచులు శీలం శేఖర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,జగన్,కొండల్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌దే

చండూరు రూరల్, 21జూన్,ప్రభాతవార్త:

సిఎం కెసిఆర్ అన్ని రంగాలతో సమానంగా ఆలయాలను అభివృద్ధి చేశారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలోని ప్రసిద్ధ దేవాలయం రామలింగేశ్వర ఆలయం వద్ద బుధవారం జరిగిన ఆధ్యాత్మిక దినోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉద్యమకాలంలోనే తాను ఆలయానికి లక్షల రూపాయలతో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సిఎం కెసిఆర్ ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. దూప దీప నైవేధ్యం కింద పూజారులకు 10వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నా ం. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని రంగాలతో పాటు ఆలయాలను అభివృద్ధి చేశ ారని,నిధులు కేటాయిం చారని అన్నా రు. బోనాల పండుగను రాష్ట్ర అధికారిక పండుగ చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు.కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యేను అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



# ఘనంగా యోగా దినోత్సవం

చిట్యాల, జూన్ 21 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్స వం మున్సిపాలిటీలోని రుషి సంస్కృతి యోగా సేవా కేంద్రంలో సిద్ద సమాధి యోగా శిక్షకులు చికిలం సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు సాధనను మరువకుండా ప్రతి రోజు ధ్యానం చేసుకుంటూ ఆహారపు అలవాట్లను మార్చుకుని జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంచం కృష్ణయ్య, వెంకన్న, గురు, కృష్ణ, పాండు, కంచర్ల ఈశ్వరయ్య, రమేష్, జానకిరాంరెడ్డి, సత్యనారాయణ, రాఘవరెడ్డి, జ్యోతి, కరుణ, అనితలు పాల్గొన్నారు

## ఉచిత కార్పోరేట్ విద్యకు ఎంపికైన ఆదర్శ విద్యార్థులు

నిడమనూరు. జూన్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన ఆరుగురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తున్న ఉచిత కార్పోరేట్ విద్యకు ఎంపికయ్యారు. కొండోజు ప్రసన్న, మెగావత్ శివరాంలు గౌతమి జూనియర్ కళాశాలకు, దానబోయిన మధు శంకర్, జిల్లేపల్లి దుర్గాప్రసాద్, కట్టబోయిన అలేఖ్య, అమృతలూరి చరణ్‌లు ప్రగతి జూనియర్ కళాశాలకు ఎంపికయ్యారు. వీరికి రెండు సంవత్సరాలు ఉచిత విద్యతో పాటు ఉచిత హాస్టల్ సదుపాయం, ఎంసెట్, నీట్ కోచింగ్ కూడా ఉచితంగా అందించనున్నారు. ఈ సందర్భ ంగా సదరు విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉపాధీ హామి పథకం ఆద్వర్యంలో ఘనంగా యోగ దినోత్సవం


పెద్దఅడిశర్లపల్లి,జూన్ 21,ప్రభాతవార్త:



మండలంలోని ఉపాధిహామి కూలీలు,అధికారులు సంయుక్తంగా జిల్లా డిఆర్‌పి అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని గుడిపల్లి గ్రామపంచాయతీలో మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకం ఆద్వర్యంలో బుదవారం నాడు అంతర్జాతీయ యోగ దినోత్సవన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది,ఈ సందర్భంగా గుడిపల్లి గ్రామంలో ఉపాధిహామి ఫథకంలో అమృత సరోవర్‌లో ఏర్పాటు చేసిన చెరవు కట్ట వద్ద దేవరకోండ క్లస్టర్ ఎపిడి రవిందర్ ఆద్వర్యంలో ఉపాధిహామి కూలీలకు,సిబ్బందికి యోగ ప్రదర్శనాలు చేయించడం జరిగింది,అనంతరం స్థానిక సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ యోగ మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం పెంపోందించుకోవచ్చని ఆయన అన్నారు.ప్రజలందరు తప్పనిసరిగా యోగను అలవర్చుకోవడంతో శరీర అవయవాలు పెంపొందించుకోవడంతో పాటు వేదశక్తి,చురుకుదనాన్ని పెంపొందుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ క్లస్టర్ ఎపిడి రవిందర్,ఎపిఓ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ ఏర్పాటును నిలిపివేయాలి

దేవరకొండ, 21జూన్,ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సమీకృత వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటును నిలిపివేయాలని బుధవారం ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది మేధావులను తీర్చిదిద్దిన కళాశాలలో సమీకృత మార్కెట్‌ను ఏర్పాటుచేయడం సరికాదన్నారు.ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకునే కళాశాలలో మార్కెట్ ఏర్పాటుతో వారి చదువుపై ప్రభావం పడుతుందని,ఏకాగ్రత లోపిస్తుందని అన్నారు. అదేవిదంగా భవిష్యత్తులో విద్యార్థులకు మైదానం కనుమరుగవుతుందని అన్నారు. వేరేచోట సమీకృత మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.వినతి పత్రం ఇచ్చినవారిలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, జిల్లాఉపాధ్యక్షులు అంకురి నరసింహ,పట్టణ కౌన్సిలర్లు గాజుల మురళి, పులిజాల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి జల్దా బాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు గంజి హరికుమార్, ఇడెం రవికుమార్, జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు చండీశ్వర్, ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు.

# వేముల మహేందర్‌సేవలు మరువలేనివి

## -సీపీయం మండల కార్యదర్శి పగిల్ల లింగారెడ్డి




భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో గల కోదండరాంరెడ్డి పెద్దన్న భవనంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో సీపీయం మాజీ జిల్లా కార్యదర్శి సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కామ్రేడ్ వేముల మహేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి పగిళ్ళలింగారెడ్డి మాట్లాడుతూ .. కామ్రేడ్ వేముల మహేందర్ చిన్న వయస్సు నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో కీలకంగా పనిచేసే అనం తరం విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించి అంచెలంచెలుగా ఎదుగుతూ భారత ప్రజాతంత్ర యువజన సంఘం కీలక పాత్ర పోషిస్తూ యువజనులను యువకులను అంత ఏకం చేసి సంఘం నడిపే యువజన సంఘాలు ఏర్పాటు చేయడంలో ఆ ప్రాంతం లో ఏర్పాటు చేసి పోరాటాలు చేసి అనేక సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ వేముల మహేందర్ అని కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో జిల్లా అధ్యక్షులుగా ఉండి జిల్లా శాతంగా వ్యవసాయ కూలీల సమస్యలపై ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకుంటూ వారి సమస్యలపై ఎప్పటికప్పుడు ఆందోళన కార్య క్రమాలు నిర్వహించి పని తగిన వేతనం ఇవ్వాలని, జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన బాటలో అమరుల ఆశయాలను సాధిస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రసాదం విష్ణు, కోటా రామచంద్రారెడ్డి, మంచాల మధు, కృష్ణారెడ్డి, లక్ష్మయ్య, జగన్, రాజు, అలీ, యాదగిరి పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి

మఠంపల్లి జూన్ 21 ప్రభాతవార్త



మండలకేంద్రంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కంఠ మహేశ్వరస్వామి దేవాలయం, గౌడ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి దాతలు సహ కరించాలని హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన ఆలయ నిర్మాణానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలకేంద్రంలో జాన్‌పహాడ్‌రోడ్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కంఠమహే శ్వరస్వామి దేవాలయం, గౌడ కమ్యూనిటిహాల్‌కు దాతలు పెద్ద సంఖ్యలో సహకరించి ఆలయ నిర్మాణానికి తోడ్పాటునందించాలని ఆయన అన్నారు. గౌడల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణాన్ని త్వరగాపూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కమిటి సభ్యులు పనులు పూర్తి చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ వల్లపుదాసు మహేష్‌గౌడ్, తాందార్‌పల్లి వెంకన్నగౌడ్, వల్లపదాసు శ్రీని వాస్‌గౌడ్, కాసాని యల్లయ్యగౌడ్, సరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి మాతృమూర్తి నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర నాయకులు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు (ఎం) మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి మాతృమూర్తి విమలమ్మ ఇటీవల మరణించగా పుల్లాయిగూడెం గ్రామంలో జరిగిన ఆమె దశ దిశ కర్మలకు భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డా.బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, బిజేపీ నాయకులతో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూదగాని శంకర్‌గౌడ్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, బీబీనగర్ మండల అధ్యక్షులు సూంచీకంటి జంగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు గూడూరు నరోత్తమ్‌రెడ్డి, ఆత్మకూరు(ఎం) మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతిగౌడ్, మాజీ మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బండి ఉప్పలయ్యగౌడ్, భువనగిరి పార్లమెంట్ సోషల్‌మీడియా కో.కన్వీనర్ సుదగాని ఉదయ్‌కిరణ్, యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కో.కన్వీనర్ గడిపట్టి ఉదయ్‌కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో రంగంపేట ఆశ్రమ పీఠాధి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీమాధవానంద స్వామి వారు దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. మాధవానంద స్వామి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పర్వతవర్ధతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కోర్టు ఆవరణలో యోగా దినోత్సవం

భువనగిరి,ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కోర్టు ఆవరణలో యోగ కార్యక్రమం నిర్వహించారు. యోగ శిక్షణను బాలయ్య, రవిలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవా అదికార సంస్థ వి.బాల భాస్కర్‌రావు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కే.మారుతీదేవీ, కార్యదర్శి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జీ కే.మురళిమోహన్, అదనపు సీనియర్ సివిల్ జడ్జీ కే.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ డీ.నాగేశ్వరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ జీ.కవిత, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

వలిగొండ, ప్రభాతవార్త :



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని నాగారం గ్రామం లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అదే విధంగా మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రందాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ మాట్లాడుతూ .. జయశంకర్ సార్ ఆశయాల కనుగుణంగా యువత ముందకు సాగాలని, ఆయన స్వప్నం, ఆయన సాధనే తెలంగాణ రాష్ట్రం సాధించాలన్నది అని, సాదించుకున్న తెలంగాణలో సబ్బండ జాతులు సమానంగా జీవించాలన్న ఆయన ఆశయాలను సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పావిరాల శ్రీనివాస్, ఎం.డీ.సలీం, వంగాల శ్రీనివాస్, బొడిగె చందు, ఆయిటిపాముల రవీంద్ర, సత్యనారాయణ, గంగదారి, రాములు, సాయిని, యాదగిరి, బత్తిని సైదులు, అఫ్రోజ్, బొడిగె నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు


రాజాపేట, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా చేపట్టారు. అందులో భాగంగా రాజాపేలోని దేవాదాయ శాఖ పరిధిలోని మహిమాన్విత అతి పురాతన శివాలయంలో పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు మండల సంఘం అధ్యక్షులు వైరాగ్యం చంద్రశేఖర పంతులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. శివాలయంలో మొదటగా అభిషేకాలు, అష్టోత్తర పూజలు, అలంకరణ ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం, దంపతులు ప్రముఖ న్యాయవాది ఆలేరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయికృష్ణ, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, పద్మశాలి సంఘం నాయకులు చందు నారాయణ, చిరంజీవులు, రామకృష్ణ, రాజాపేట మండల జర్నలిస్టులు ఫోరం అధ్యక్షులు మరియు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంత అభివృద్ధి ప్రజల క్షేమం కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని పచ్చని తోరణాలు, పూలమాలలతో ముస్తాబు చేశారు. తీర్థ ప్రసాద వితరణ అనంతరం ఆశీర్వచనం చేశారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం సర్పంచ్ వెన్నకూడి రామోహన్ శర్మ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నోట్ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచిగా చదివి పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. దత్తాయపల్లి పాఠశాలలో రెస్ట్‌రూం లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నట్లు, ఇట్టి విషయాన్ని పిన్నపరెడ్డి రాంరెడ్డి, శైలేందర్‌రెడ్డికి తెలపడంతో వారు అట్టి రూమ్‌ను నిర్మించడానికి ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజాపేల తహసిల్దార్ కార్యాలయంలో పలువురి బదిలీలు

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో పలువురు ఉద్యోగులను బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆర్ఐగా పనిచేస్తున్న ప్రభుదాస్ మోత్కూరు మండలానికి, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వెంకట్‌రెడ్డిని బొమ్మలరామారం మండలానికి బదిలీ కాగా అంతకుముందు జూనియర్ అసిస్టెంట్ రమేష్ కూడా వేరే మండలానికి బదిలీ అయ్యారు. వీరి స్థానాల్లో ఇతర మండలాల నుండి బదిలీపై వేరేవారు రానున్నారు.

## జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు మరువలేనివని, తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతోమంది యువకులను ఉత్తేజులను చేస్తూ ఉద్యమం ముందుకు నడిపారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా 2,043 ఆలయాలలో ధూప దీప నైవేద్య పథకానికి శ్రీకారం





మొదటి పేజీ తరువాయి

ఉట్టిపడుతుందన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత మన పండుగలకు, వేడుకలకు ప్రపంచ ఖ్యాతి లభించిందని, స్వరిపాలన తెలంగాణ స్వంత అస్థిత్వంలో కూడిన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందని, ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతం ఆధ్యాత్మికంగా నిరాధారణకు గురైందని, సమైఖ్య రాష్ట్రంలో కేవలం 1,805 ఆలయాలకు ధూప దీప నైవేధ్య పథకం అమలు చేస్తే ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు 6,641 ఆలయాలకు ఈ పథకాన్ని విస్తరించారని, దీంతో అర్చకుల జీవన విధానంలో ఎంతో అభివృద్ధి కనపడుతుందని అన్నారు. ధూప ధీప నైవేధ్యం పథకం ద్వారా అర్చకుల వేతనాలను రూ.6వేల నుండి రూ.10వేల వరకు పెంచుతామని సీఎం కేసిఆర్ నిర్ణయించారని, దేశంలోనే అత్యంత పురాతన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పేరొందిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామి ఆలయాన్ని దాదాపు రూ.1,200ల కోట్ల వ్యయంతో పునఃనిర్మించడం జరిగిందని, దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల కోసం వీటీడీఏ 35 ఎకరాల భూమిని సేకరించిందని, ఇప్పటి వరకు వేములవాడ ఆలయ అభివృద్ధి విస్తరణకు రూ.70 కోట్ల ఖర్చు చేశామని, అంతేకాకుండా వేములవాడ అభివృద్ధికి రూ.50 కోట్లు, యాదాద్రి అభివృద్ధికి రూ.200ల కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందని అన్నారు. కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి రూ.500ల కోట్లు సీఎం కేసిఆర్ మంజూరు చేశారన్నారు. కామన్ గుడ్ ఫండ్, స్పెషల్ డెవెలప్‌మెంట్ ఫండ్ ద్వారా అనేక ఆలయాలను అభివృద్ధి చేసుకున్నామని, అర్చకులకు, ఆలయ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలను చెల్లిస్తున్నామని, భక్తుల వసతుల కల్పన కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని, ఇలా ఆధ్యాత్మికంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు ఆధ్యాత్మికంగా ఎంతో అభివృద్ధి చేసిన సీఎం కేసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ మూడవసారి గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ .. కొంతమంది ఏసీ గదిలో కూర్చొని అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నిస్తున్నారని, అభివృద్ధి ఎక్కడ జరిగిందో సంక్షేమ పథకాలు ఎక్కడ అమలవుతున్నాయో అక్కడే దశాబ్ది ఉత్సవాలను ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించుకుంటున్నామం, గత తొమ్మిదేళ్ళలో జరిగిన అభివృద్ధి ప్రతిపక్షాల కళ్ళకు కనపబడడం లేదని, స్వరాష్ట్రంలో సీఎం కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందని అన్నారు. కరెంటు కష్టాల నుండి బయపడ్డామని, మంచినీటి కష్టాలు తీరాయని, ఫ్లోరైట్ రక్కసి సమస్య నుండి ఉమ్మడి నల్గొండ జిల్లా బయట పడిందని, వ్యవసాయ రంగంలో గణనీయ ప్రగతిని సాధించామని, సంక్షేమ పథకాల అమలుతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపామని, ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో సమాజంలో శాతం సామరసర్యాలు నెలకొంటాయని, ఈ క్రమంలో అధిక ప్రాధాన్యత నిస్తున్నారని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్నారని అన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట - రాయగిరిలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వేద పాఠశాలకు మంత్రులు భూమి పూజ చేశారని, అన్నదాన సత్రాన్ని అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్ సమీపంలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీతరెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, కలెక్టర్ పమేలా సత్పతి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జూన్ 21 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇరు రాష్ట్రాల పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలి - జిల్లా ఎస్‌పి రాజేంద్రప్రసాద్



**మఠంపల్లి జూన్ 21 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అంతర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన మట్టపల్లి వద్ద ఉభయ రాష్ట్రాల పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూర్యపేట జిల్లా ఎస్‌పి ఎస్.రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని ఎన్‌సిఎల్ పరిశ్రమ కాన ఫ్రరెన్ స్రహల్ నందు ఇరు రా ష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కోదాడ డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి, మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్‌టిఆర్ జిల్లా, పల్నాడు జిల్లాలకు చెందిన నందిగామ డిఎస్‌పి జనార్ధన్ నాయడు, సత్తెనపల్లి డిఎస్‌పి ఆదినారాయణ, గురజాల డిఎస్‌పి అప్పలరాజు, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు 30 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా బోర్డర్‌లో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలని, అంతర్ రాష్ట్ర, అ ంతర్ జిల్లా పోలీస్ చెక్‌పోస్టుల ఏర్పాటు, నిర్వహణ, తనిఖీలు, కేసులనమోదు, గంజాయి, మాదకద్రవ్యాల ము ట్టడి, అక్రమ మద్యం సరఫరా కట్టడి, నాటుసారా తయారీలో వాడే ముడిసరుకు, నల్లబెల్లం, పటిక, రవాణా కట్టడి, నకిలీ విత్తనాల నిరోధం, దొంగతనాల నిరోధం, పాత దొంగలు, నేరస్థులు సంచారాల కట్టడి, ఇంటిలిజెన్స్ సమాచారం, తదితర అంశాలపై ఇరు రా ష్ట్రాల పోలీస్ అధికారులతో సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణ, ప్రలోబాలను నిరోధిస్తూ ఓటర్లు ప్రశా ంత వాతావరణంలో ఓటు వేసే విధంగా వారికి స్వేచ్ఛను కల్పించేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల సరిహద్దు అధికారులు, సిఐలు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐలు, డిసిఆర్‌బి సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగ ద్వారా స్థిరమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చు

### -కలెక్టర్ పమేలా సత్పతి




**భువనగిరి, ప్రభాతవార్త :** యోగా సాధన ద్వారా స్థిరమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ సమేలా సత్పతి అన్నారు. బుధవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. మనిషి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక కోణాలన్నింటిని సంయోగపరిచి స్థిరమైన, సంతృప్తికరమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని యోగా దోహదం చేస్తున్నదని ప్రతి రోజు దైనందిక జీవితంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని దూరం చేసుకోవడానికి 20 నుండి 30 నిమిషాలు యోగ చేయడం చాలా అవసరమన్నారు. ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ఒత్తిడి దూరం చేసుకోవడానికి 20 నుండి 30 నిమిషాలు సీటు నుండి లేచి నడవడం, శరీర కదలికలు పాటించడం ద్వారా నొప్పులు, వత్తిడిని దూరం చేయవచ్చుని, యోగా కొన్ని రోజులు చేసి ఆపకూడదని, ప్రతి రోజు పాటిస్తేనే ఆరోగ్య ఫలితాలు పొందగలుగుతారని, ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం లేదని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.మల్లికార్జునరావు మాట్లాడుతూ .. మన ప్రధాని నరేంద్రమోడీ యోగాను ప్రపంచ వ్యాప్తంగా పాటించేలా ప్రాచుర్యం చేశారని, ప్రాణాయామ ప్రక్రియలు మానసిక ఏకాగ్రత, ప్రశాంతత కలిగిస్తాయని, ఒత్తిడితో వచ్చే మధుమేహం, అస్తమా, రక్తపోటు, గుండెపోటు, నడుం, మోకాళ్ళ నొప్పులు తగ్గించడానికి తోడ్పడతాయని అన్నారు. మన పురాతన కాలం నుండి ఎంతో ప్రాధాన్యత ఉన్న యోగాను మనందరం పాటించి జీవనశైలీ వ్యాధులను దూరం చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరియా ఆసుపత్రి కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎస్.చిన్నానాయక్, డాక్టర్ వినోద్, డా.అనిల్‌రెడ్డి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డా.శిల్పిని, డా.యశోద, ప్రోగ్రాం అధికారి డా.సుమన్‌కళ్యాణ్, యోగా శిక్షకులు డా.గీత, డా.రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



